


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా







సంపుటి - 06 | సంచిక 156 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 03, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# దేశపురోగతి పురాతనం వైపు !



అధునాతన కాలంలో పురాతన కలహాలు

చదువులకు సంస్కారాలకు స్వస్తి పలుకుతున్న యువత

మతాలు... యుద్ధాలు.. గొడవలు... స్త్రీలపై మానభంగాలు ప్రస్తుత దేశ అభివృద్ధిలో మూల సూత్రాలు

అరాచక పాలనకు ఆదర్శవంతంగా రూపుదిద్దుకుంటున్న భారతదేశ పాలన

వికృత చేష్టలు కలిగిన మనుషుల చేతిలో మారణాయుధాలు

మతం మారితే కులంవర్తించదా! రాజకీయ హామీల నెరవేర్పు మారితే దేశ బహిష్కరణ వర్తించదా !

తెలుగు రాష్ట్రాలలో అత్యంత రాజకీయ ప్రజాదరణ పొందుతున్న నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ నిజాదారాలను కనుమరుగు చేస్తుంది

ప్రస్తుత భారతదేశంలో స్త్రీలను అక్కా...చెల్లె ....అనుకుంటూనే అత్యంత క్రూరంగా చంపుతున్నారు

మతోన్మాదుల దాడులకు ప్రాణాలు కోల్పోతున్న సామాన్య ప్రజలు

దేశ భద్రతకు దిక్కులేదు దేశ రక్షణకు భరోసా లేదు

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

"నీ చేతితో తాకిన నీటిని త్రాగనివాడు నీ ఓటు ద్వారా ఎన్నికై నీ గురించి పార్లమెంటులో ఎందుకు పోరాటం చేస్తాడు "అని పలికిన "దాదా సాహెబ్ కాన్సిరాం"పలుకులను ప్రస్తుతం జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అహంకారం నెత్తికెక్కితే ఒక్కసారి ఊరు బయట సమాధుల వైపు చూడు మన కన్నా గొప్ప గొప్ప వాళ్ళు మరణించి సమాధుల్లో ఉన్నారన్న సంగతిని ప్రతి ఒక్కరం గుర్తించాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పతనం చేయడానికి అరాచక శక్తులను తయారు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశ రక్షణ కోసం పాటుపడాల్సిన నాయకులు పురాతన ఆచారాలను బలపరచడం కోసం సామాన్య మనుషులను అరాచక శక్తులుగా, మానవ

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## పంతం నెగ్గించుకున్న ట్రంప్

వాషింగ్టన్ : ఉక్రెయిన్‌పై అనేక వారాల నుంచి అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి చేస్తున్న ఖనిజాల వెలికితీత ఒప్పందంపై ఇరు దేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ఇరు దేశాలు బుధవారం అధికారికంగా ప్రకటించాయి. ఈ ఒప్పందంతో ఉక్రెయిన్‌లో విలువైన ఖనిజాలు, లోహాలను అమెరికా వెలికితీసుకుంటుంది. అదే సమయంలో రష్యాతో సంక్షోభం సమయంలో ఉక్రెయిన్‌కు అమెరికా కొంత మేరకు సహాయం చేస్తుంది. ఈ ఒప్పందాన్ని ఇప్పటి వరకూ యునైటెడ్ స్టేట్స్- ఉక్రెయిన్ రీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అని ఇరు దేశాలు పిలిచాయి. తాజాగా దీనికి ఆర్థిక ఒప్పందంగా ప్రకటించాయి. ఈ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఉక్రెయిన్ ఆర్థిక మంత్రి యులియా స్వైరిడెంకో వాషింగ్టన్‌కు చేరుకున్నారు. బుధవారం రాత్రి వరకూ కూడా ఈ ఒప్పందంపై చర్చలు జరిగాయి. తరువాత ఈ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధికారులు ప్రకటించారు. ఉక్రెయిన్‌రష్యా మధ్య దాదాపు మూడేళ్లగా సంక్షోభం నడుస్తోంది. ఉక్రెయిన్‌కు సహాయం చేయడంపై ట్రంప్ అసంతృప్తితో ఉన్నారు. ఉక్రెయిన్‌పై పెట్టిన పెట్టుబడి తిరిగిరావాలని ట్రంప్ కోరుకుంటున్నారు. ఈ ఒప్పందంతో అమెరికా ఉక్రెయిన్‌కు చేసిన సాయం కంటే తిరిగి ఎక్కువ పొందుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

## అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులు అరెస్ట్

2

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం

అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి

60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు


ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు

అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది

చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట

అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ

అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం



2

## పందెంతో ఐదు ఫుల్ బాటిల్లు తాగి ప్రాణాలు వదిలేశాడు..



4



## యూఎస్ వీసా కోసం కాన్సులేట్‌కు కెసిఆర్

**హైదరాబాద్, మే2(జై భీమ్ న్యూస్):**


యూఎస వీసా కోసం మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారని సన్నిహితులు తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో పాస్‌పోర్ట్ రెన్యువల్ కోసం పత్రాలు సమర్పించారు.. ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా అమెరికన్ కాన్సులేట్ కి చేరుకున్న కేసీఆర్ తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి ఉన్నారు.. ఈ ఏడాది ఫిబ్రవరి 19 కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి వచ్చిన విషయం తెలిసిందే. పాస్ పోర్ట్ రెన్యువల్ కోసం ఆయన కార్యాలయానికి వచ్చారు. ఆయన తన డిప్లమాటిక్ పాస్‌పోర్ట్ ను సబ్మిట్ చేసి సాధారణ పాస్‌పోర్ట్ ను తీసుకున్నారు. ఇప్పుడుగచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికాకు కెసిఆర్ దరఖాస్తు చేశారని సమాచారం.

## మోసం కేసులో అఘోరి శ్రీనివాస్‌కు 14రోజుల రిమాండ్

**షాద్‌నగర్, మే2(జై భీమ్ న్యూస్):**

సినీ నిర్మాత వద్ద డబ్బులు తీసుకొని మోసగించారనే ఫిర్యాదుపై అఘోరీ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసిన మోకిల పోలీసులు శుక్రవారం కేసు విచారణలో భాగంగా మరోమారు షాద్‌నగర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి ముందు ప్రవేశపెట్టారు. చేవేళ్ల కోర్టులో ప్రవేశపెట్టవెల్సి ఉండగా అక్కడి కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తిగా ఉన్న రవి.. షాద్‌నగర్ న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో మోకిల పోలీసులు షాద్‌నగర్ కోర్టులోని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి రవి అఘోరీ శ్రీనివాస్‌కు మరో 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. దీంతో మోకిల పోలీసులు అఘోరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.






## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి

నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు

అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి

భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి

4

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

**స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం**
**అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి**
**60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు**
**ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు**
**అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది**
**చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట**
**అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ**
**అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం**

**అమరావతి,మే2(జై భీమ్ న్యూస్) :**

ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ 'పురోగతి' పురాతనం వైపు

మొదటి పేజీ తరువాయి

మృగాలుగా తయారుచేసి మనుషుల ప్రాణాలు తీయిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. దేశంలో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయా చట్టాలు పనిచేస్తున్నాయా ప్రభుత్వ వ్యవస్థలు పనిచేస్తున్నాయా! అరాచక శక్తుల ఆగడాలు పనిచేస్తున్నాయా ప్రజలు ఎటు తేల్చుకోలేకపోతున్నారన్నారు. దేశవ్యాప్తంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలకు మంచి చేకూర్చే క్రమంలో ఎన్నికల హామీలను నెరవేరుచాల్సిన తరుణంలో పట్టింపు లేని పాలకులుగా తయారై 1925కు చెందిన ప్రాణాంతక సంస్థ ప్రచారాలను బలపరిచే క్రమంలో తెగ బిజీ అయిపోయినారన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేస్తున్నామని దేశ ప్రజలను నమ్మిస్తూ దేశం లోపల మనుషుల ప్రాణాలను తీయిస్తూ లెక్కకు మించిన మరణ వ్యవస్థను పెంచి "పూజి"స్తున్నారన్నారు. 100 అబద్ధాలు ఆడైనా ఒక ప్రాణాన్ని నిలబెట్టాలనేది ఎంతటి గొప్పతనమో ఏలాంటి వదంతులు లేని 100 నిజాలు కలిగిన నిజాయితీపరులను పుట్టగొడుగులను పీకేస్తున్నట్లు హతమారుస్తుండడం అంటే నిజమన్నారు.. మహిళలను అక్కా.... చెల్లి.... అనుకుంటూనే నడిరోడ్డుపై నగ్న ప్రదర్శనలకు తావిచ్చే విధంగా బలాత్కారాలకు గురి చేస్తూ కిరాతకంగా హతమారుస్తున్నారు. మన భారతదేశ సంస్కృతి ఎంత హీనంగా మారిందంటే ఆలయంలోనికి పూజ కోసం వచ్చిన మహిళపై ఏడుగురు యువకులు కిరాతకంగా బలాత్కారం చేసి చంపడమే కాకుండా దాహం అడిగిన మహిళకు మూత్రవిసర్జన చేసిన భయానాది భయంకరమైన హత్యకు పాల్పడే నయవంచనకు దిగజారిందన్నారు. భారతదేశ పేరులోనే భరతమాత అనే స్త్రీని కొనియాడుతున్నామని పురాతన శాస్త్రాలకు నుండి మొదలుకొని నేటి వరకు ప్రగల్భాలను పలుకుతున్న ప్రభుత్వాలు నేడు భారతదేశ వ్యాప్తంగా స్త్రీ జాతికి ఇస్తున్న గౌరవం ఏమిటో దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని పతనం చేయడం కోసం ప్రభుత్వాలు ఎంతలా ప్రయాస పడుతున్నాయో ప్రభుత్వ వ్యవస్థలలో పనిచేస్తున్న ఉన్నత అధికారులకే అంతుచిక్కడం లేదన్నారు. దేశ పరిపాలనకు భద్రత లేదు ప్రజాస్వామ్యానికి రక్షణ లేని విధంగా నేటి పాలకుల పరిపాలన కొనసాగుతుండడం అత్యంత హేయనీయమన్నారు.నాడు 1925 నేడు 2025 మధ్యకాలంలో మహిళలపై జరిగిన అప్రతిష్టపు దాడులే 2025 సంవత్సరంలో అవలంబించబడుతూ... కొనసాగుతుండడం ఏదో కారణం దాగి ఉందని అదేమిటో భారతదేశ ప్రజలు గమనించాలని వివరించారు. ప్రస్తుత సమాజంలో నిజాయితీగా బ్రతికితే నిలువునా చీరేసే పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ హామీలను నెరవేర్చాల్సిన ప్రభుత్వ నాయకులు ప్రజల మధ్య పట్టపగలే భరించరాని పగలు పెంచుతూ ఒకరికొకరు ప్రాణాలు తీసుకుంటుంటే అహ్లాదకరంగా ,ఆనంద భరితంగా, సంతోషాలతో ఏసీ గదులలో ఆనంద పడుతున్నారన్నారు. దేశం రక్షణ లేమిలో తల్లిడిల్లుతుందని బాధపడుతున్నారు. భరతమాత కన్నీరు పెట్టే స్థాయికి భారతదేశ హత్యాకాండ కొనసాగుతుందని దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వాలను పరిపాలిస్తున్న పాలకులదేనన్నారు. బ్రతికితే బ్రతకండి చస్తే చావండి మాకు ఏం సంబంధం లేదనే విధంగా రాజకీయ నాయకుల అహంకారం తలకు నెత్తికెక్కిందని విమర్శించారు. మతమార్పిడి రాజ్యాంగ స్వేచ్ఛలోని భాగమని తెలిపినప్పటికిని రాజకీయ మార్పిడి ఏ చట్టంలోకెళ్లి పుట్టుకొచ్చిందో రాజకీయ నాయకులు తెలియజేయాలన్నారు లేదంటే రాజకీయాల్లో మార్పులు సంభవిస్తున్నప్పుడు పార్టీలు మారుతున్న నాయకులపై దేశద్రోహం కేసులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా ప్రజాస్వామ్యం నశించిపోతుందని తెలుగు రాష్ట్రాల్లో ఒంటరివాడుగా నిలకడగా ప్రజలకు మేలు చేసిన నాయకునిగా అత్యంత ప్రజాదారణ పొందుతున్న నేతగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక్కసారిగా గుర్తుకు చేసుకుంటున్నారన్నారు. ఉత్తర రాష్ట్రాల దాడుల ప్రభావం దక్షిణాది రాష్ట్రాలకు చేరుకుందని అది తుఫానులా మారి ప్రజలకు ప్రజలే నరహంతకులుగా మారిపోయి విచ్చలవిడిగా దాడులు చేసుకునే స్థాయికి ప్రజాస్వామ్యం దిగజార్చ పడుతుంటే రాజకీయ నాయకులు ఎవరి గొప్పలు వాళ్లే చెప్పుకుంటూ భజనల్లో గడిపేస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే ప్రభుత్వ కాలం చెల్లుబాటైన రోజున పరిస్థితులు తారుమారై మనం తలపెట్టే క్రూరమైన తలంపులకు 100 రేట్లు అనుభవించాల్సి ఉంటుందని ప్రజాస్వామ్యంలో బ్రతుకుతున్న ప్రతి రాజకీయ నాయకుడు గుర్తించి తీరాలన్నారు. రాజకీయం అన్నాక విమర్శలు ప్రతి విమర్శలు తిట్టుకొనుడు ప్రశ్నించుకొనుడు సర్వసాధారణమని అలాంటివి కాకుండా కుట్రలు, దాడులు ,అణిచివేతలు,అక్రమ కేసులు, లాంటివి కొత్త తరహా రాజకీయాలు కొనసాగుతున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అంతంత మాత్రమే అయినప్పటికిని ప్రజలకు మేలు చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికిని రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలను రక్షించలేకపోతుందన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ విషయానికి వస్తే భారతదేశంలోనే అత్యంత దరిద్రమైన పరిపాలన కొనసాగిస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కేవలం ఆంధ్రప్రదేశ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని తెగ బిల్డప్పులు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాయకులు సంవత్సర కాలంలోనే 20 సంవత్సరాల వ్యతిరేకతను మూటగట్టుకున్నారన్నారు. నోరు తెరిస్తే మైకుల ముందు ఎన్ని నీచమైన అబద్ధాలు ఆడుతున్నారో తెలుగు ప్రజలు పక్కగా గమనిస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై నేటిజర్లు సంధిస్తున్న కామెంట్స్ ను చూసి కూటమి ప్రభుత్వం తలకాయ ఎక్కడ పెట్టుకోవాలో నిర్ణయించుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాలలో పురాతన ఆచారాలను పాటించాలని దాడులు మొదలుపెట్టింది మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వమని దుయ్యపట్టారు. తెలుగుజాతి సంస్కృతిని భారతదేశం గర్వించే స్థాయికి చేరుస్తామని ఉపన్యాసాలు పలుకుతూ సామాన్యులకు రక్షణ లేకుండా ప్రాణాలను హరి చేతిలో పెట్టుకొని బ్రతికే స్థితికి తెలుగు రాష్ట్రాల రాజకీయాలను దిగజారుస్తుండడం సిగ్గుకరమన్నారు. ప్రజలకు న్యాయం చేయలేకపోయినా... మేలు చేయకపోయినా పరవలేదు గాని కీడు మాత్రం తలపెట్టదని ప్రభుత్వాలకు సూచించారు. మీరిచ్చిన హామీలు మీరే నెరవేర్చకపోతే ప్రజలకు మేలు ఎలా జరుగుతుందని సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేయకపోయినా ప్రజలకు రక్షణ కల్పించలేకపోయిన పరవాలేదు కానీ ప్రజల ప్రాణాలను అకారణంగా తీయకండి హితవు పలికారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు వచ్చినప్పుడు దానినే నిరంతరం కొనసాగించాలి గాని ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న మత కల్లోలాల గొడవలను తెలంగాణ రాష్ట్రంలో కూడా కొనసాగించబడడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు వాటన్నిటికీ కారకులు ఎవరైనా ప్రశ్నించారు.దేశంలో హిందువులైన దళితులపై కూడా కిరాతకంగా దాడులు చేయిస్తుంటే ప్రజలు ఎలా బ్రతకాలో ప్రభుత్వాలు నిర్ణయించాలన్నారు. భారతదేశం హిందూ మతానికి నిలయమా సామాన్య ప్రజల ప్రాణాలను అరించి వేయడానికి ఆదర్శమా రాజకీయ నాయకులు తేల్చుకోవాలన్నారు.

## ఇజ్రాయెల్ అడవుల్లో భీకర కార్చిచ్చు

ఇజ్రాయెల్‌లోని జెరూసలెం శివారు లోని అడవుల్లో భీకర కార్చిచ్చు చెలరేగింది. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలులు వల్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. మంటలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని, జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డుని మూసివేశారు. బాధితుల సహాయం కోసం సైన్యం కూడా రంగం లోకి దిగింది. ఇప్పటివరకు 23 మందికి చికిత్స జరిగిందని, 13 మంది కాలిన గాయాలతో చికిత్స తీసుకుంటున్నారని అధికారులు తెలిపారు.

## అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులు అరెస్ట్

అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థి వీసాపై అమెరికాకు వచ్చిన ఇద్దరు భారతీయ యువకులు వృద్ధులను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతుండడంతో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. నిందితులను భారత్‌కు చెందిన 24 ఏళ్ల మహమ్మదిల్హామ్ వహెూరా, హజియాలి వహారాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వారు చికాగో లోని ఈస్ట్‌వెస్ట్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నట్లు తెలిపారు. తనకు స్కామర్ల నుంచి ఫోన్ వచ్చిందని ఓ వృద్ధుడు పోలీసులను ఆశ్రయించాడని అధికారులు పేర్కొన్నారు. స్కామర్లు తమను ప్రభుత్వ ఏజెంట్లుగా చెప్పుకొని ఓ కేసు విషయంలో డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడ్డారని అతడు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో క్రిప్టోకరెన్సీ ఎటిఎం ద్వారా బంగారం కొనుగోలు చేసి వారికి ఇచ్చారని తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్న అధికారులు నిందితులను అదుపు లోకి తీసుకున్నారు. గతం లోనూ వీరు ఇదే విధంగా పలువురు వృద్ధులను మోసం చేసినట్టు గుర్తించామన్నారు.

## అమెరికాలో భార్య, కుమారుడిని చంపి ఆత్మహత్య చేసుకున్న భారతీయుడు

న్యూయార్క్: అమెరికాలో భారత్‌కు చెందిన ఓ టెక్ తన భార్య, ఒక కుమారుడిని చంపి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కర్నాటకలోని మాండ్యా జిల్లాకు చెందిన హర్షవర్ధన్(57), శ్వేత పన్యం(44) తన ఇద్దరు కుమారులతో కలిసి వాషింగ్టన్ ప్రాంతం న్యూక్యాజిల్‌లో ఉంటున్నాడు. హర్షవర్ధన్ తన భార్య శ్వేత, ఒక కుమారుడిని తుపాకీతో కాల్చి చంపి అనంతరం తాను కాల్చుకున్నాడు. మరో కుమారుడు ఇంట్లో లేకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఏప్రిల్ 24న ఈ ఘటన చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని స్థానిక పోలీసులు వెల్లడించారు. 2017లో భార్య శ్వేతతో కలిసి భారత్‌కు తిరగొచ్చాడు. మైసూర్ లో హెూలోవరల్డ్ అనే రోబోటిక్ కంపెనీని ప్రారంభించారు. ఈ కంపెనీకి సహ వ్యవస్థాపకురాలి శ్వేత ఉంటున్నారు. కంపెనీకి మంచి పేరు రావడంతో సరిహద్దులో భద్రత కోసం రోబోలను తయారు చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీని హర్షవర్ధన్ కలిశారు. కరోనా సమయంలో నష్టాలు రావడంతో కంపెనీని మూసేసి మళ్లీ అమెరికాకు వెళ్లిపోయారు. గతంలో హర్షవర్ధన్ మైక్రోసాఫ్ట్‌లో పని చేసినట్టు సమాచారం. రోబోటిక్ నిపుణుడిగా హర్షవర్ధన్‌కు మంచి పేరు ఉంది.

## ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి



వాషింగ్టన్ : పెహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి అని అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను మట్టుబెట్టే ప్రక్రియకు భారత్‌కు పాకిస్తాన్ పూర్తిగా సహకరించాలని ఆయన సూచించారు. తాజాగా ఆయన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. జెడివాన్స్ భారత్ పర్యటనలో ఉన్న సమయంలోనే పెహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగి 26 మంది మృతి చెందారు. ఈ విషయంపైనే ఫాక్స్ ఇంటర్వ్యూలో మీడియా ప్రతినిధి 'భారత్, పాక్‌ల గురించి మీరు ఆందోళన చెందుతున్నారా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నపై ఆయన స్పందించారు. 'ముఖ్యంగా రెండు అణ్వాయుధ శక్తుల మధ్య ఇలాంటి సంఘటన జరగడం ఆందోళన కలిగించే విషయం. మేము మా స్నేహితులు భారత్, పాకిస్తాన్‌లతో సన్నిహిత సంబంధాలనే కలిగి ఉన్నాము. ఈ ఉగ్రదాడి ప్రాంతీయ సంఘర్షణకు దారితీయని విధంగా భారత్ ప్రతిస్పందిస్తుందని మేము ఆశిస్తున్నాము. పాకిస్తాన్ వారు ఈ ఉగ్రదాడికి బాధ్యత వహిచేంత వరకు భారత్ భూభాగంలో జరుగుతున్న ఉగ్రదాల వేటాడే ప్రక్రియకు భారత్‌కు సహకరించాలి' అని ఆయన అన్నారు.

## రామ్ దేవ్ బాబాకు ఢిల్లీ కోర్టు మందలింపు

న్యూఢిల్లీ: హమ్ దార్ద్ అఫ్జా పానీయంపై వివాదాస్పద వ్యాఖ్యలను చేస్తూ కొత్త వీడియో విడుదల చేసినందుకు యోగా గురువు బాబా రామ్ దేవ్ ను ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా మందలించింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, అలాంటి ప్రకటనలను చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక దశలో కోర్టు ధిక్కారణకు పాల్పడినట్లు ప్రకటించేందుకు కోర్టు సిద్ధమైంది. కోర్టు ఆదేశాలకు తలవొగ్గిన బాబా రామ్ దేవ్ 24 గంటల్లో సోషల్ మీడియాతో సహా అన్ని వేదికల్లోనూ, వివాదాస్పద ప్రకటనను తొలగించేందుకు అంగీకరించాడు.వెంటనే తొలగించే పని చేపట్టారని ఆయన తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించాడు.భవిష్యత్ లోనూ ఇలాంటి ప్రకటనలు చేయబోరని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ కేసు విచారణ సందర్భంగా రామ్ దేవ్ బాబా ఎవరి నియంత్రణలోనూ లేదని, తన సొంత ప్రపంచంలో విహరిస్తున్నాడని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. హమ్ దార్ద్ రూహ్ అఫ్జా పై షర్బత్ జిహాద్ అంటూ బాబా రామ్ దేవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూపతంజలి గులాబ్ షర్బత్ ను ప్రచారం కోసం చేసిన ఈ అభ్యంతర ప్రకటనలపై రామ్ దేవ్, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పై హమ్ దార్ద్ నేషనల్ పౌండేషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఏప్రిల్ 22న ఢిల్లీ హైకోర్టు రామ్ దేవ్ వ్యాఖ్యలను ఖండిస్తూ, ఇలాంటి ప్రకటనలు సమర్థించలేనివని పేర్కొన్నది.

# సంపాదకీయం

## కొత్త పుంతలు తొక్కుతున్న అబద్ధాలు

నీ స్నేహితులను చూస్తే నువ్వెలాంటి వాడివో తెలుస్తుందన్నది ఒక లోకోక్తి. అనేక దేశాల నేతలు డోనాల్డ్ ట్రంప్ తమ జిగినీ దోస్తు అని చెప్పుకోవటం, చెట్టపట్టాల్ వేసుకొని తిరగటం తెలిసిందే. ట్రంప్ దాదాపు ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మీడియాతో మాట్లాడితే, నోరు విప్పేది లేదని మోడీ భీషణ ప్రతిజ్ఞ చేసినట్టు వ్యవహరిస్తారు! ట్రంప్ పచ్చి అబద్ధాల కోరు అని చైనా తాజాగా చెబుతోంది, ఒక్క చైనాయే కాదు, అమెరికా మీడియా సైతం గతంలోనూ ఇప్పుడూ అదే చెబుతోంది. రోజూ ఎన్ని అసత్యాలు, తప్పుడు సమాచారం చెబుతున్నదీ లెక్కలు తీయటం ఒక పనిగా మారింది. తాజా అబద్ధం ఏమిటంటే చైనా అధ్యక్షుడు తనతో మాట్లాడినట్లు ట్రంప్ చెప్పాడు. ఎప్పుడు అంటే అవన్నీ మీకెందుకు మూడు నాలుగు వారాల్లో పన్నుల మీద అమెరికా ఒప్పందం చేసుకుంటుంది అన్నాడు. పన్నుల నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు చైనా సంకేతం పంపింది, పూర్తి విజయం నాదే అని కూడా చెప్పుకున్నాడు. పన్నుల గురించి అమెరికాతో ఎలాంటి సంప్రదింపులు, చర్చలు జరగటం లేదని చైనా విదేశాంగ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు స్పష్టం చేశాయి. అమెరికా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించాయి. ఇక ట్రంప్ అసత్యాలు, వక్రీకరణల విషయానికి వస్తే రెండోసారి పదవీ స్వీకారం చేసిన రోజే 20 అబద్ధాలు చెప్పినట్లు మీడియా విశ్లేషించింది. తొలి నాలుగేళ్ల పదవీ కాలంలో 30,573 అబద్ధాలు చెప్పినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక వెల్లడించింది. తొలి వంద రోజుల్లోనే 492 అబద్ధాలు, 2020లో ఓటింగ్‌కు ముందు నవంబరు రెండవ తేదీన ఒక్క రోజే 503 అవాస్తవాలు చెప్పి ఓటర్లను ఆకట్టుకొనేందుకు చూసినట్లు ఆ పత్రిక పేర్కొన్నది. నిజంగా ఒక రాజకీయ నేత అలా మాట్లాడతారా అన్న అనుమానం ఉంటే ట్రంప్, అతగాడి స్నేహితులను చూడాల్సిందే. ట్రంప్ నోటి నుంచి సగటున రోజుకు 21 తప్పుడు సమాచారం లేదా అబద్ధాలు వెలువడినట్లు తేలింది. తొలి ఏడాదిలో రోజుకు సగటున ఆరు, రెండో ఏడాది 14, మూడో ఏడు 22, నాలుగో సంవత్సరం 39 చొప్పున, అంటే పదవీ కాలం ముగిసే వ్యవధి దగ్గరపడిన కొద్దీ అబద్ధాలు పెరిగాయి. న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం సంస్థ ఏకంగా ట్రంప్ అబద్ధాల సమాచార కేంద్రాన్నే ఏర్పాటు చేసింది. రెండోసారి తొలి రోజే రెండు ప్రసంగాలలో 20 అబద్ధాలతో ప్రారంభం అయిన తీరు చూస్తే నాలుగేళ్లలో గత రికార్డును బద్దలు కొట్టేందుకు ఎంతో కాలం పట్టదనిపిస్తోంది. ఒక ప్రధానిగా నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎవరికైనా అభినందనలు తెలపటం ఒక సంప్రదాయం, కానీ అబద్ధాల కోరు ట్రంప్‌ను నా స్నేహితుడు అంటూ మోడీ సందేశాలు పంపారు. వివిధ సందర్భాలలో వర్ణించారు కూడా. రాజకీయాల పుట్టుకతోనే అబద్ధాలు కూడా వెంట వచ్చాయిగానీ ఇటీవలి కాలంలో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎవరు అవునన్నా కాదన్నా వాటికి డోనాల్డ్ ట్రంప్, అతగాడి బాటలో నడిచే వారు నిష్ణాతులుగా మారారు. అతగాడిని చూసి ఉత్తేజం, ఉత్సాహం పొంది ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు లేదా ప్రధానులు కూడా సిగ్గూ ఎగ్గూ లేకుండా అవాస్తవాలు, అసత్యాలు, వక్రీకరణలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకుడంటే ఒపీనియన్స్ (అభిప్రాయాలు) మారుస్తూ ఉండాలని గురజాడ చురక అంటించారు. ఆయనే ఇప్పుడు బతికి ఉంటే అబద్ధాలు చెప్పని వాడు రాజకీయ నేత కానే కాదని గిరీశం చేత చెప్పించి ఉండేవారు. జర్నలిస్టులు వార్తలను సేకరించే పనిలో భాగంగా నేతల మాటల్లో అబద్ధాలు ఎన్ని ఉన్నాయో ఎత్తి చూపే పని భారం వారి మీద పడిందంటే అతిశయోక్తి కాదు. ఫ్యాక్ట్ చెక్ పేరుతో కొన్ని సంస్థలు ప్రత్యేకంగా సిబ్బందినే నియమించాయి. ట్రంప్ రెండవసారి జనవరి 20న పదవిని చేపట్టి వందవ రోజు పూర్తి చేసుకొనేందుకు ముందుకు పోతున్నాడు. ఈ లోగానే మీడియాను అణచివేసేందుకు కూడా పూనుకున్నాడు. సరిహద్దులు లేని రిపోర్టర్లు అనే సంస్థ పత్రికా స్వేచ్ఛ మీద రాజ్యాంగేతర దాడి ఎలా జరుగుతున్నదో వివరించింది. ఆరోగ్యం, నేరాల వంటి సమాచారం తెలుసుకొనేందుకు వీలు కల్పించే ప్రభుత్వ సంస్థల వెబ్‌సైట్ల నుంచి ఎనిమిదివేల పేజీలను ప్రభుత్వం తొలగించింది. జనాలు, మీడియాకు సమాచారం అందకుండా చేయటం తప్ప ఇది మరొకటి కాదు. ప్రభుత్వం నిర్వహించే 180 రేడియో స్టేషన్లను మూసివేసేందుకు గాను వాటికి అందచేస్తున్న 110 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేయాలని పార్లమెంట్‌ను కోరాడు. దీనివలన గ్రామీణ, సుదూర ప్రాంతాల వారికి వాటి సేవలు నిలిచిపోతాయి. ప్రభుత్వ రంగంలోని మీడియాకు ప్రతి ఏటా సగటున ఒక పౌరుడు చెల్లిస్తున్న మొత్తం కేవలం 1.6 డాలర్లు మాత్రమే. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి అధ్యక్ష భవన వార్తలను సేకరించకుండా అసోసియేటెడ్ ప్రెస్(ఏపి) సంస్థ విలేకర్లను నిషేధించారు. మెక్సికో గల్ఫ్ పేరును అమెరికా గల్ఫ్ అని మార్చినప్పటికీ ఆ సంస్థ తన వార్తలో పాత పేరునే వినియోగిస్తుండటమే దీనికి కారణం. ఏప్రిల్ 9న ఒక కోర్టు ఈ నిషేధం ఎత్తివేయాలని ఆదేశించినప్పటికీ ఖాతరు చేయటం లేదు. తన స్వంత సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా 64 సార్లు మీడియా మీద అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడు. 2021 జనవరి ఆరున కాపిటోల్ వద్ద జర్నలిస్టులపై దాడి చేసిన కేసులో శిక్షలు పడిన తన అనుచరులైన 13 మంది గూండాలను క్షమాభిక్ష పేరుతో విడుదల చేశాడు. మీడియా సంస్థలను వేధించేందుకు ఆరు కంపెనీలపై విచారణకు ఆదేశించాడు. ప్రాజెక్టు 2025 పేరుతో ట్రంప్ ఎజెండాకు రూపకల్పన చేసిన బ్రెండన్ కార్, మీడియా నియంత్రణ కమిషన్ చైర్మన్‌ను చేసిన తరువాత ట్రంప్ గురించి విమర్శనాత్మక వార్తలను అందించే సిబిఎస్, ఎబిసి, ఎన్‌బిసి, ఎన్‌పిఆర్, పిబిఎస్, కాలిఫోర్నియా టెలివిజన్‌లపై విచారణ పేరుతో వేధింపులకు పూనుకున్నాడు. నాలుగు సంస్థలపై ట్రంప్ వ్యక్తిగతంగా పరువునష్టం కేసులు వేశాడు. ఇక కమ్యూనిజానికి, తమను వ్యతిరేకించే దేశాల గురించి తప్పుడు ప్రచారం చేసేందుకు అమెరికా ప్రభుత్వం యుఎస్ ఏజన్సీ ఫర్ గ్లోబల్ మీడియా అనే సంస్థను దశాబ్దాల క్రితమే ఏర్పాటు చేసింది. తరువాత మీడియా పెద్ద ఎత్తున విస్తరించి అలాంటి ప్రచారం చేసేందుకు వాటితో పెద్దగా అవసరం లేకపోయింది. అందుకే అది నిర్వహించే రేడియో, టీవీ సేవలను నిలిపివేయాలని ప్రభుత్వం నిధులను నిలిపివేసింది. విలేకర్లను సెలవుపై వెళ్లాలని కోరారు. ఈ సంస్థ ద్వారా నిర్వహించే వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, యూరోప్ లిబర్టీ వంటి వాటిలో కమ్యూనిస్టు, ప్రజాస్వామ్య వ్యతిరేక వార్తలను ప్రచారం చేస్తున్నారు. అవి ఎంతగా రెచ్చగొట్టినా అమెరికా పాలక వర్గానికి వచ్చిన మేలేమీ లేకపోవటంతో ట్రంప్ వాటికి నిధులు నిలిపివేశాడు. ఈ చర్య వలన మూడున్నర వేల మందికి పైగా జర్నలిస్టులు, ఇతర సిబ్బంది ఉపాధి కోల్పోనున్నారు. ఈ సంస్థలలో పని చేస్తూ తప్పుడు వార్తలను ప్రచారం చేసిన జర్నలిస్టులలో విదేశాలకు చెందిన 84 మందిని స్వదేశాలకు పంపాలని నిర్ణయించింది. అయితే వారిలో అనేక మందిని ఆయా దేశాలు కేసులు పెట్టి జైలు పాలు చేసే అవకాశం ఉందట. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసేందుకు వివిధ దేశాలలో ప్రైవేటు టీవీలు, పత్రికలకు, కొందరు జర్నలిస్టులకు సిఐఏ, ఇతర సంస్థల ద్వారా పెద్ద ఎత్తున నిధులు అందచేస్తున్న సంగతి తెలిసిందే.

# ఆర్థికాభివృద్ధిలో అసమానతలెన్నో

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత పాలకులు ఇకనైనా ప్రజల వాస్తవ పరిస్థితిని గమనించి, ఈ ఆర్థికాభివృద్ధి వాపా లేక బలుపా అని బేరీజు వేసుకుని ముందుకుసాగడం ఉత్తమం. ఎందుకంటే ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సంస్థలు వివిధ అంశాలపై ప్రకటించిన అనేక ర్యాంకులు పరిశీలిస్తే భారతదేశ వాస్తవ అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాల' సాధనలో మన దేశం 109వ స్థానంలో నిలిచింది. మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)లో 134వ స్థానం, సంతోష సూచికలో 126వ స్థానంలో, ఆకలి సూచిలో 105వ స్థానంలో, అవినీతిలో 96వ స్థానంలో, పోషకాహార లోపంలో 111వ స్థానంలో, మహిళా రక్షణ లో 128వ స్థానంలో, మల్టీ డైమెన్షనల్ పావర్టీలో 126వ స్థానంలో, లింగ సమానత్వంలో 129వ స్థానంలో, తలసరి ఆదాయంలో 124వ స్థానంలో, అక్షరాస్యత రేటు 80% శాతం లోపు, నిరుద్యోగం దాదాపు 5% శాతంతో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో భారత్ ఐదవ ఆర్థిక వ్యవస్థగా మారటం వల్ల భారతదేశానికి ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకుకలిగిన ప్రయోజనం ఏమిటి? ఇది మన అందరినీ వెంటాడుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నలకు నేటి పాలకులు సమాధానం చెప్పాలి. నేటికి భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రపంచంలోనే ప్రాముఖ్యత కలిగిన వంద విశ్వవిద్యాలయాల్లో మన దేశం నుంచి ఒకటి లేకపోవడం గమనార్హం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అవుతున్నా, నేటికీ వివిధ ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు సుమారు 70 కోట్ల మందికి పంచుతూ, కనీసం ఒక్క పూట భోజనం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు పరిశీలిస్తే, తేటతెల్లం అవుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ, పేద మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది. ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మండుతున్నాయి.ఎక్కడ చూసినా నిరుద్యోగం తాండవిస్తున్నది. ఉద్యోగ ఉపాధి అవకాశాలులేక వలసల భారతంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారినా ఎవరికి లాభం? కేవలం ఈ అభివృద్ధి అంతా కొందరి బడా పారిశ్రామిక వేత్తలు, సంస్థలకు చెందినదిగా గుర్తించాలి. కార్పొరేట్ వ్యక్తుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చెబుతూ పాలకులు ప్రజలను నమ్మించడం ఇకనైనా మానాలి. దేశానికి అన్నం అందించే అన్నదాతలు ఆర్తనాదాలు పాలకులకు వినబడడం లేదు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు కనపడటం లేదు. కేవలం నాలుగు రహదారులు, ఆరు విమానాశ్రయాలు, పది పదంతస్థుల ఆకాశహర్మ్యాలు నిర్మించి, యాభై, డెభై అడుగుల విగ్రహాలు, సందర్శించే దేవాలయాలు, ఆకర్షించే కుంభమేళా వంటివి చేయడం ద్వారా దేశంలో పేదరికం తగ్గుతుందా! ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా వాస్తవాలు ఎల్లకాలం దాచలేరు. గతంలో 8%, 9% ఉన్న జిడిపి, నేడు 5 నుంచి 6 మధ్య కదలాడుతున్నదని గ్రహించాలి. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలతో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇకనైనా పాలకులు పారిశ్రామిక రంగానికి, వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. గతంలో కంటే కొన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినా, కీలక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఉంది. 'చైనా' వలే స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేయాలి. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. నినాదాలు కాదు సరైన నిర్ణయాలు తీసుకోవడం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు ఊబిలో కూరుకు పోకుండా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. కుల, మత, వర్గ, భాష, లింగ వివక్షలు తొలగించడానికి కృషి చేయాలి. అంతేకాని కొందరు బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ వ్యక్తుల బిలియనీర్ల సంపదే దేశ అభివృద్ధి అని నమ్మి, దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారింది అని చెప్పి మురిసిపోవడం చాలా ప్రమాదకరం అని గ్రహించాలి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు 'దేశ ప్రజలు అందరి అభివృద్ధే దేశాభివృద్ధి' అని నమ్మి ముందుకు సాగడం ఉత్తమం.

# ముసాయిదా తీర్మానం నీరుగారినట్టేనా!

పహల్గాం ఉగ్రఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగేలా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం పాఠం ఉంటుందని భారత్ ఆశించింది. కానీ తీర్మానం ఎవరికీ ఏమాత్రం నొప్పి కలగని రీతిలో మొక్కుబడి తంతుగా ముగిసింది. " అంతర్జాతీయ శాంతిభద్రతలకు తీవ్రమైన ప్రమాదం కలిగించే బహు రూపాల్లో, వ్యక్తీకరణల్లో ఉగ్రవాదం నెలకొంది. ఉగ్రవాద మూకలను, వారిని పెంచి పోషిస్తున్న బాధ్యులను చట్టం ముందుకు తీసుకురావలసిన అవసరం ఉంది" అని తీర్మానం ప్రకటించింది. ఈ ప్రకటనలతో ఎలాంటి ఫలితం ఉండదన్న సంగతి అందరికీ తెలిసిందే. పహల్గాం దాడికి తామే బాధ్యులమని ది రెసిస్టెన్స్ ఫోర్స్ (టిఆర్ఎఫ్) మొదట్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ టిఆర్ఎఫ్ పేరు తీర్మానంలో ఎక్కడా ప్రస్తావించలేదు. అలాగే టిఆర్ఎఫ్ వంటి ఉగ్రవాద పిల్ల సంస్థలకు మూలవేరుగా పేర్కొనే లష్కర్ ఇ తొయిబాను ఉగ్రవాద సంస్థగా భద్రతా మండలి ఎప్పుడో గుర్తించింది. పహల్గాం దాడి వెనుక లష్కర్ ఇ తొయిబా ప్రేరణ ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ లష్కర్ ఇ తొయిబా పేరు కానీ, దీంతో సంబంధం ఉన్న గ్రూపుల విషయం కానీ తీర్మానంలో ఎక్కడా పేర్కొనక పోవడం విశేషం. ముస్లిమేతరులను టార్గెట్ చేసుకున్న ఉగ్రవాదుల గురించి కానీ, మతపరమైన ఉద్రిక్తతలను ప్రేరేపించే లక్షం పెట్టుకున్న విద్రోహ చర్య గురించి కానీ, తీర్మానంలో రేఖామాత్రమైనా ప్రస్తావించలేదు. ఉగ్రవాద నిర్మూలన ప్రయత్నంలో గతంలో మాదిరిగా భారత ప్రభుత్వంతో అన్ని దేశాలూ సహకరించాలన్న సూచన కూడా తీర్మానంలో చోటు చేసుకోలేదు. ఇదివరకటి తీర్మానాలతో పోలిస్తే ఇప్పటి తీర్మానం భాష ముసాయిదా పూర్తిగా నీరు కారిపోయినట్టు స్పష్టమవుతోంది. రాజీ పూర్వకంగా అందరికీ ఆమోదయోగ్యమైన భాషను ఉపయోగించినట్టు తెలుస్తోంది. దీని వెనుక పాకిస్థాన్, చైనా దేశాల ప్రభావం ఉన్నట్టు చెప్పవచ్చు. భద్రతా మండలికి శాశ్వతేతర సభ్య దేశంగా ఈ ఏడాదే పాకిస్థాన్ ఎన్నికైంది. పాకిస్థాన్‌కు సర్వకాల మిత్రదేశం చైనా. పాకిస్థాన్‌ను ఇరకాటంలో పెట్టే సంక్లిష్టమైన తీర్మానాలను తీసుకురాకుండా చూడడంలో చైనా హస్తం ఉంది. గతంలో కూడా అనేకసార్లు పాకిస్థాన్ పక్షాన చైనా నిలిచిన ఉదంతాలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిపై తమపై వచ్చిన ఆరోపణలపై ప్రపంచ దేశాల దృష్టిని మళ్లించేందుకు పాకిస్థాన్ ఎంతో ప్రయత్నిస్తోంది. దానికి చైనా, అమెరికా సాయం కోరుతోంది. ఈ సందర్భంలో పహల్గాం దాడిపై నిష్పాక్షిక దర్యాప్తును వేగవంతం చేయాలని పాకిస్థాన్ డిమాండ్ చేస్తోంది. దానికి చైనా వంత పాడుతోంది. అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలైనా సరే పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏ తీర్మానం తీసుకువచ్చినా ఆమోదం లోకి తీసుకురావద్దని ప్రస్తుత భద్రతా మండలి అధ్యక్షుడు , ఫ్రాన్స్ దౌత్యవేత్తకు పరోక్షంగా చైనా సంకేతాలందిస్తోంది. ఫలితంగా భద్రతా మండలి తీర్మానం పసలేక మెత్తగా వెలువడింది. తీర్మానంలో టిఆర్ఎఫ్ పేరు లేకుండా చేయడంలో అమెరికాతో కలిసి చైనా లాబీ చేయడంలో కృతకృత్యురాలైంది. ఎలాంటి సాక్షాధారాలు లేవని టీఆర్ఎఫ్‌ను తప్పించింది. దీంతో టీఆర్ఎఫ్ తన ఇదివరకటి ప్రకటనను ఉపసంహరించుకుంది. టీఆర్ఎఫ్ పేరును తొలగించి భద్రతా మండలి తుది తీర్మానం ఖరారు చేసిన తరువాత పాకిస్థాన్ విధానపరమైన వైఖరికి అనుకూలంగా తనకు తాను మలచుకుంది. పాకిస్థాన్ సార్వభౌమత్వాన్ని , భద్రతను చైనా సమర్థిస్తుందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఝూ ప్రకటించడం ఈ సందర్భంగా గమనార్హం. పాకిస్థాన్‌లో వివిధ ప్రాజెక్టుల్లో కొన్ని వేల మంది చైనా జాతీయులు పనిచేస్తున్నారు. మిత్రదేశమైన పాకిస్థాన్‌ను ఉగ్రవాద విషయంలో తూర్పారపట్టితే పాక్‌తో వైరం కొని తెచ్చుకోవలసి వస్తుందని, పాక్ లోని చైనా జాతీయులకు రక్షణ లేకుండా పోతుందని చైనా ముందుచూపుతో వ్యవహరిస్తోంది. భద్రతా మండలి వ్యవహారం భారత్‌కు అసంతృప్తి కలిగిస్తోంది. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ అత్యంత కఠినమైన పదజాలంతో తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలన్న ఆలోచనలో భారత్ ఉంది. పాకిస్థాన్ స్థావరంగా ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్న జైష్ ఇ మొహమ్మద్ చీఫ్ మసూద్ అజహర్ నిర్వాకాన్ని పుల్వామా దాడి తరువాత భారత్ ప్రపంచానికి చాటి చెప్పింది. పహల్గాం దాడికి బాధ్యులైన టిఆర్ఎఫ్ వంటి ఉగ్రసంస్థలను ఐక్యరాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలకు నిరూపించాలన్న పట్టుదలతో భారత్ ఉంది. 2008 లోముంబై, 2019 లో పఠాన్‌కోట్, 2019లో పుల్వామా ఉగ్రదాడులు జరిగిన నేపథ్యంలో అలాంటి ఉగ్రదాడులకు వీలు కల్పించకుండా ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తామని పాకిస్థాన్ గతంలో అనేక సార్లు భారత్‌కు ద్వైపాక్షిక చర్చలో హామీలు ఇచ్చింది. కానీ ఏవీ నెరవేర్చలేకపోయింది. భారత్‌తో దౌత్యపరమైన సంబంధాలు కూడా సరిగ్గా సాగించడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక మూలాలపై వేటు వేయాలన్నది భారత్ ప్రధాన లక్షం. ఉగ్రసంస్థలకు పాకిస్థాన్ నిధులు అందిస్తోందన్న కారణం చూపించి ఫైనాన్షియల్ టాస్క్ ఫోర్స్ ముందు పాక్‌ను నిలబెట్టాలని భారత్ సిద్ధమవుతోంది. 2012 నుంచి 2015,2018 నుంచి 2022 సమయాల్లో పాకిస్థాన్‌ను గ్రే లిస్టులో ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్సు ఉంచిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ప్రపంచ వేదిక సాక్షిగా ఉగ్రవాద నిర్మూలనకు బహుముఖ ప్రయత్నాలు చేయాలని భారత్ యోచిస్తోంది. ముంబై ఉగ్రదాడుల్లో కీలక పాత్ర వహించిన ఉగ్రవాది తహవూర్ రాణాను అమెరికా నుంచి బహిష్కరింప చేసి ఏ విధంగా భారత్ తన చట్టం ముందుకు తీసుకు రాగలిగిందో అదే విధంగా పహల్గాం ఉగ్రదాడి ముష్కరులను న్యాయస్థానం ముందు నిలబెట్టగలిగితేనే పహల్గాం దాడిలో అమరులైన వారికి ఆత్మశాంతి లభిస్తుంది.

# బూదరాజు సేవలు చిరస్మరణీయం

తెలుగు భాషకు తన జీవనాన్ని అంకితంగా సమర్పించుకున్న వారు అరుదు. వారిలో బూదరాజు రాధాకృష్ణ ప్రముఖులు. వాక్ నిపుణత, వ్యాకరణ విలాసం, పదబంధాల పరిపుష్టతతో కూడిన ఆయన రచనలు పరిశుద్ధమైన భాషా సేవకు నిలువెత్తు నిదర్శనాలు. 'తెలుగు భాషా భక్తుడు' అనే పదం ఆయనకు అక్షరార్థంగా అంకితమవుతుంది. బూదరాజు రాధాకృష్ణ తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక విశిష్టమైన వ్యక్తి. వారు కేవలం ఒక భాషా శాస్త్రవేత్తగానే కాకుండా, సీనియర్ పాత్రికేయులుగా, రచయితగా, అనువాదకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు. తెలుగు భాషకు, పాత్రికేయ రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. తెలుగు సాహితీ సముద్రంలో ఎన్నో మాణిక్యాలు వెలుగుతూనే ఉన్నాయి. అటువంటి అమూల్య వెలుగులు ప్రసాదించిన మణి మాణిక్యాలలో ఒకరు బూదరాజు రాధాకృష్ణ. భాషపై అపారమైన ప్రేమ, పరిశోధనా దృక్పథం, పాత్రికేయ శ్రద్ధ, రచనా నైపుణ్యంఈ నాలుగు మణిపూసలతో ఆయన నిర్మించిన జీవన మార్గం తెలుగు భాషాభిమానులకు మార్గదర్శిగా నిలిచింది.బూదరాజు రాధాకృష్ణ 1932 మే 3న ప్రకాశం జిల్లా వేటపాలెం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య చీరాలలో, ఉన్నత విద్య విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సాగింది. భాషపై ఆసక్తితో "%ఎఱర్శీతీఱఎఝ్రీ +తీఝఎఝతీ శీట ఝఝతీశ్రీఎ ుఎశ్రీబస్త్రబ ×అంఎతీఱజ్ఞ్‌ఱశీఅం%" అనే విషయంపై 1965లో డాక్టరేట్ పొందారు. ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించిన భాషా అధ్యయనానికి చెందిన అపూర్వ కీర్తిగా గుర్తించబడింది. చీరాల వి.ఆర్.ఎస్. కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా తన ఉపాధ్యాయ జీవితం ప్రారంభించిన రాధాకృష్ణ , తర్వాత తెలుగు అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. భాషా ప్రామాణి కతకు తోడ్పడే అనేక పుస్తకాలను ఈ సమయంలో సమీకరించారు. 1988లో పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఆయన సేవా ధర్మం ముగిసి పోలేదుకావలసిన చోటా, అవసరమైన సమయంలో రచన ద్వారా ఆయన శబ్దజీవితమై మిగిలారు. పదవీ విరమణ అనంతరం "ఈనాడు" జర్నలిజం సంస్థ లో ప్రాచార్యులుగా పదేళ్ల పాటు సేవలందించారు. ఎంతోమంది యువ పాత్రికేయులకు భాషా శాస్త్రం, రచనా వ్యాకరణం బోధించి, వారిని సామాజిక పరిణతితో కూడిన రచయితలుగా తీర్చిదిద్దారు. "పుణ్యభూమి" శీర్షికతో 'సి. ధర్మారావు' కలం పేరుతో వందలాది వ్యాసాలు రాసారు. భాషా విలువ, సంస్కృతి పరంపర, చరిత్ర సంక్రమణ, సమకాలీన సమీక్ష వంటి అనేక అంశాలు ఆయన వ్యాసాల్లో పదునైన పరిశీలనతో కూడుకున్నవి. ఈ వ్యాసాలు ప్రజలలో పఠనాభిరుచి పెంచేలా, ఆలోచనలను పెంచేలా ఉండేవి. తెలుగు భాషా శాస్త్ర పరిశోధనకు బూదరాజు కృషి విలువైనదిగా గుర్తించ బడింది. "వాస్తు పదకోశం", "వ్యవహార కోశం", "తెలుగు దినపత్రికల భాష" వంటి ప్రామాణిక రచనలు ఆయన మేధస్సుకు నిదర్శనాలు. నన్నయ పూర్వకాలపు శాసన భాషను అధ్యయనం చేసి, మాండలికాల వ్యాప్తిపై చేసిన విశ్లేషణ భాషా పరిశోధకులకు గొప్ప వనరుగా నిలిచింది. వ్యాకరణ నియమాలు, వినియోగ నిబంధనలు, భాషా అభివృద్ధిలో సమాజ పాత్ర వంటి అంశాలపై ఆయన వ్యాఖ్యానాలు అత్యంత విలువైనవిగా భావించ బడుతున్నాయి. రాధాకృష్ణ రచయితగా తెలుగుని ప్రభావవంతమైన భావ ప్రకటనకు ఒక పటిష్ఠమైన రూపకర్త. పాత్రికేయులకు మార్గదర్శకంగా "రచన రీతులు", "తెలుగుబడి" వంటి పుస్తకాలు రచించారు. మహాకవి శ్రీశ్రీ జీవితాన్ని ఆంగ్లంలో రచించి, స్వయంగా తెలుగులోకి అనువదించారు. "మరవరాని మాటలు" అనే గ్రంథంలో తెలుగు సాహిత్యంలోని అమూల్య సూక్తులను సంకలనం చేశారు. అంతేకాక, నోమ్ చాంస్కీ, కార్ల్ మార్క్స్, గుల్జార్ వంటి రచయితల రచనలను తెలుగులోకి అనువదించి భావానువాదానికి అర్థవంతమైన ప్రమాణాలు నెలకొల్పారు. జ్ఞానం, వినయం, మిత భాషణం, శ్రద్ధ అనే నాలుగు గుణాలతో ఆయన మానవీయత వెలిసింది. నుకల నారాయణ, కాళోజీ నారాయణరావు, న్యాపతి సుబ్బారావు వంటి ప్రముఖులతో ఉన్న సన్నిహిత సంబంధాలు ఆయన సమాజాభిముఖ దృక్పథానికి ప్రతీకలుగా నిలిచాయి. విశేషమైన విషయ పరిపక్వత, పదాలను నాణ్యంగా ఉపయోగించే నైపుణ్యం ఆయన రచనలకు స్ఫూర్తి నిచ్చాయి. బూదరాజు రాధాకృష్ణ జీవితం తెలుగు భాషకు అంకితమై, పరిశోధనతో నిండి, శ్రద్ధతో నడిచిన ఆత్మ సాక్షాత్కార యాత్ర. ఆయన రచనలు నేటికీ తెలుగు అధ్యాపకులకు, పాత్రికేయులకు, తర్జుమకారులకు మార్గదర్శిగా నిలుస్తున్నాయి. తెలుగు భాషే తన ముక్తిపథం అని నమ్మి జీవితాంతం అదే వైపు నడిచిన బూదరాజు రాధాకృష్ణ , సాహిత్యాన్ని మానవీకరించిన సాహితీ వేత్త గానే నిలిచారు. ఆయన రచనలు భాషానురాగులకు ఆదర్శంగా, పాత్రికేయులకు పాఠశాలలా నిలిచాయి. తెలుగు భాషా పట్ల ఆయన కలిగిన భక్తిసజీవంగా శబ్దంలో, వాక్యంలో, వ్యాసంలోఇప్పటికీ స్పందిస్తోంది.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు





**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి**

**నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**

**అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి**

**భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు అడుగులు కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు అడుగుల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, 4680 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నారని, దీనికి సంబంధించిన శాఖల వారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశామని, విద్యార్థులకు సరిపోవు బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లను ఏర్పాటు చేశామన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులును ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రవీందర్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాసులు, నడికూడ తహసీల్దార్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వివిధ దేశాల సుందరీమణుల వరంగల్ సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఈ నెల 14న చారిత్రక వేయిస్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించనున్న సుందరీమణులు**

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన వరంగల్ సందర్శన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇతర అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి హనుమకొండ హరిత కాకతీయ హోటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం, బతుకమ్మ ఆట పాట కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి వేయి స్థంబాల దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. చారిత్రక వేయి స్థంభాల దేవాలయం సందర్శన అనంతరం ఫోర్ట్ వరంగల్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆ తదుపరి హరిత కాకతీయ కు చేరుకుని డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డీసీపి అంకిత్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, పర్యాటకశాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అయోమయంలో బిసి డిగ్రీ గురుకుల విద్యార్థులు



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖలో అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలతో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు అయోమయానికి గురవుతున్నారని బిఆర్ఎస్వి సీనియర్ నాయకుడు డా. పా లమకుల కొమురయ్య వాపోయారు రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాలల సొసైటీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల సొసైటీలు అందులో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులను ప్రకటించారు కానీ అందరిది ఒకదారైతే బిసి వెల్ఫేర్ డిగ్రీ గురుకుల సొసైటీ లో ఉన్న పై అధికారులది ఒకదారిలా ఉంది వేసవిలో మండుతున్న ఎండలతో విద్యార్థులు తాగడానికి చల్లని నీళ్లు లేక కళాశాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న ఇప్పటివరకు వేసవి సెలవులు ప్రకటించకపోవడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని అన్నారు రాష్ట్రంలోని చాలా కళాశాలలో విద్యార్థులకు అధ్యాపకులకు కనీసం ఫ్యాన్లు మరియు ఇతర మౌలిక వసతులు లేకపోవడం వలన విద్యార్థులు అనేకమార్లు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు అంతేకాక మండుతున్న ఎండలతో విద్యార్థిని విద్యార్థులు డిహైడ్రేషన్కు గురవుతున్నారు అన్నారు కావున ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి బీసీ వెల్ఫేర్ డిగ్రీ గురుకుల విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించాలని అలాగే కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు కత్తెరపల్లి దామోదర్. కేయు ఇంచార్జి జెట్టి రాజేందర్ జిల్లా,కో ఆర్డినేటర్ అరురి రంజిత్, యూనివర్సిటీ నాయకులు కొనుకటి ప్రశాంత్ రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పందెంతో ఐదు ఫుల్ బాటిల్లు తాగి ప్రాణాలు వదిలేశాడు..




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

నలుగురు స్నేహితుల మధ్య సరదాగా మొదలైన పోటీ ఓ యువకుడి ప్రాణాలు తీసింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన 21 ఏళ్ల కార్తీక్ అనే యువకుడు ఫ్రెండ్స్‌తో కలిసి రూ.10వేలకు పందెం వేసుకొని..ఐదు సీసాల మద్యంతాగి ప్రాణాలు కోల్పోయాడు.పోలీసుల వివరాల ప్రకారం..కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాలోకు చెందిన కార్తిక్ అనే యువకుడికి గత ఏడాది వివాహం జరిగింది. అతని భార్య ఈ మధ్యే ఓ బిడ్డకు జన్మనిచ్చినట్టు తెలుస్తోంది. అయితే కార్తిక్, అతని మరో ముగ్గురి ఫ్రెండ్స్‌తో కలిసి పార్టీ చేసుకునేందుకు వెళ్లినట్టు తెలుస్తోంది. ఇక నలుగురు ఫ్రెండ్స్ పార్టీలో కూర్చుంటే మామూలుగా ఉంటుందా.. ఒకరిపై ఒకరు జోక్స్ వేస్తూ, పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, ఎంతో సరదాగా ఏంజాయ్ చేస్తూ గడుపుతారు. కొన్ని సార్లు తినడం, తాగడం విషయంలో బెట్టింగ్స్ కూడా వేసుకుంటారు. ఇలాగే కార్తీక్, అతని ఫ్రెండ్స్ వెంకట రెడ్డి, సుబ్రమణి, మరో ముగ్గురి కలిసి పార్టీ చేసుకుంటుండగా ఓ పందెం పెట్టుకున్నారు. కార్తిక్ తాను ఐదు ఫుల్ బాటిల్స్ మద్యం తాగుతానని..ఫ్రెండ్స్‌తో అన్నట్టు తెలుస్తోంది. అలా తాగితే రూ.10,000 ఇస్తానని ఓ స్నేహితుడు కార్తీక్‌తో పందెం వేసుకున్నట్టు సమాచారం. దీంతో పెట్టుకున్న పందెం ప్రకారం.. కార్తీక్ ఐదు ఫుల్ బాటిల్స్ తాగినట్టు తెలుస్తోంది. అయితే అంతా బాగానే ఉంది అనుకున్నారు. కానీ మద్యం తాగిన కొద్దిసేపటికి కార్తిక్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో స్నేహితులు కార్తిన్‌ను వెంటనే కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. కార్తిక్‌ను పరీక్షించిన వైద్యులు అతనికి చికిత్స అందించారు. కాగా పరిస్థితి విషమించడంతో హాస్పిటల్‌లో పొందుతూ అతను మరణించాడు. దీంతో కార్తిక్ కుటుంబ సభ్యుల ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కార్తిక్ స్నేహితులు వెంకట రెడ్డి, సుబ్రమణి సహా ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వారి స్నేహితుల్లో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. మిగతా వారి కోసం పోలీసులు గాలిస్తున్నట్టు సమాచారం.

## ఉప్పల్ గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ తిరుమల్

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్



వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పల్ గ్రామంలో 15 కమ్యూనిటీ సిసి కెమెరాల ఏర్పాటులో భాగంగా వాటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏసిపి కాజీపేట పి.తిరుమల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామ రక్షణకు, దొంగతనాలు జరుగకుండా ఉండడానికి తొడ్పడుతాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ.హరికృష్ణ, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

ఈ నెల 4వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగాం 2 వున్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు, ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుందంగా, జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీలు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధిచబడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.



# మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్‌లను అందజేసిన సీపీ







**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన, కానిస్టేబుల్ నర్సింహా స్వామి కుటుంబానికి 7లక్షల 36వేల, 830 రూపాయలు, మరో కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి 5లక్షల 87 వేల భద్రత విభాగం మంజూరు చేసిన చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, ఎ.ఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి సింహవాహనం మీద ఊరేగింపు





**వరంగల్ జై భీమ్ న్యూస్**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడుచున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం రోజున శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉష:కాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరాచార్య జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం చతుః స్థానార్చన, ఉత్సవాంగ నిత్యబలి పూర్తిచేసి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి సింహవాహనం మీద ఊరేగింపు జరిపారు. సాయంకాలం గజవాహనం మీద శ్రీలక్ష్మీమాతగా అలంకరించి ఊరేగించి దేవస్థాన ప్రాంగణంలో సుందరంగా నిర్మించిన కళ్యాణ మండపంలోకి శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ సుందర మూర్తులను వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని అధికారులు మరియు అర్చకులు ఆధ్వర్యవములో అర్చకుల పరస్పర సమన్వయంతో నిర్వహించడం ఒక దివ్యానుభూతిని కలిగించింది. శుక్రవారం రోజున కార్యక్రమాలకు ఉభయదాతలైన కమ్మసేవా సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేసిన అనంతరం మధ్యాహ్నం దాదాపు 3000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ రోజు శుక్రవారం కూడా కావడంతో భక్తులు వవేలాదిగా గుడికి పోటెత్తారు. కమ్మసేవా సంఘం, వరంగల్ వారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు జరిపిన అన్నదానం భక్తుల ప్రశంసలకు పాత్రమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో హైదరాబాదు కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, దిల్షుక్నగర్ కమ్మసేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.వి. కృష్ణప్రసాద్, తెలంగాణా రాష్ట్ర కమ్మ సేవా సంఘం కోశాధికారి రత్నాకర్రావు, వరంగల్ జిల్లా కమ్మకుల ప్రముఖులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి అభిషేకం అనంతరం ముత్తయిదువులు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవం సాయంకాలం గం. 07-00లకు ప్రారంభమైంది. చతుర్దశ భువనాధీశ్వరుడు అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, దేవదేవుడు జగద్రక్షణార్థము సకల దేవతలు, శివ భక్తుల యొక్క ఆయురారోగ్య ఐశ్వర్యముల అభివృద్ధి సకలాభ్యుదయ నిశ్రేయసముల కొరకు అవతరించిన శ్రీ భద్రేశ్వరునికి వివాహాంగ భూతముగా ద్వితీయ స్వర్ణయజ్ఞోపవీతమును సమర్పించారు.

అనంతరం మదర్థం కన్యాం వృణీధ్వం అని ఎనమండుగురు బ్రాహ్మణులను దక్షిణ ఇచ్చి పర్వతరాజు వద్దకు పంపగా కన్యాదాతలకు బ్రాహ్మణులు వరుని మూడుతరాల ముందు వంశ చరిత్ర వివరించి కన్యను అర్థించి కన్యాదాత తన పూర్వజుల మూడుతరాల వంశ చరిత్రను వివరించి కన్యను వరింపుడు అని బ్రాహ్మణులను ప్రార్థించిన పిమ్మట లోక కళ్యాణము గూర్చి వరించుచున్నాము అని బ్రాహ్మణులు అంగీకరించినట్లు జరిపిన తంతు భక్తులను ఆకట్టుకుంది. అపుడు కన్యాదాత అయిన పర్వతరాజు జగద్రక్షుడైన భద్రేశ్వరుడను పేరుగల శివుని కొరకు నా కన్యను ఇచ్చుచున్నాను. అని వాగ్దానము చేయగా కన్యాదతచే వరపూజ, మధుపర్కవిధి నిర్వహించి వరుని కాళ్ళు కడిగి కన్యాదానము మహా సంకల్ప పఠన పూర్వకంగా జరిపి మంగళాష్టకముల చూర్ణిక పఠించి వధూవరులు ఒక శిరస్సు పై మరియొకరు గుడజీరక మిశ్రమము (జిలకర్ర, బెల్లం) నుంచుకొని సుముహూర్తము జరుపబడిన అనంతరం యోక్త్ర మంగళ్యధారణము అక్షతారోపణము (తలంబ్రాలు) ఇత్యాది భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ ఘట్టాన్ని అర్చకులు సుస్వర మంత్రోచ్చారణ జరుపుతుంగా ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషు, ముఖ్యఅర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపాఠశాల అధ్యాపకులు శ్రీ తాతాభట్ల నర్సింహశర్మ, స్మార్త విశారద గణేశ ఆత్రేయ శర్మచే నిర్వహింపబడిన కళ్యాణోత్సవ తంతు తంతు భక్తులకు నేత్రోత్సవాన్ని కలిగించింది. ఈ సందర్భముగా ప్రముఖ అద్వైత వేదాంత శాస్త్ర పండితులు "వేదరత్న" బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ, కరీంనగర్ గారు జరిపిన శివకళ్యాణ వైభవము ప్రవచనము శ్రోతలను అలరింపజేసింది. ప్రకృతి సిద్ధమైన భద్రకాళీ దేవస్థాన వాతావరణం ఆలయ ప్రాంగణంలో ఒకవైపు, అర్చకులు నిర్వహించే తంతు వేదమంత్రాలు ఇంకొకవైపు వేణుగోపాల శర్మ ప్రవచనం మిరుమిట్లు గొలిపే విద్యుదీపకాంతులు మాటల్లో చెప్పడానికి అందని ఒక దివ్యమైన మధురానుభూతిని భక్తులకు ప్రసాదించింది. ఈ కళ్యాణోత్సవం అనంతరం రుచికరమైన విందు భోజనం భక్తులందరికీ కళ్యాణ ప్రసాదముగా అందజేశారు. కళ్యాణోత్సవ వేదిక అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దారు. వివిధ రకాల పూలు, మామిడాకులు, కొబ్బరిమట్టలు, అరటిచెట్లు ఇత్యాది వాటితో అలంకరణలతో శోభాయమానంగా ఉండటానికి కారణభూతులైన ఆలయ ఈఓ శేషుభారతిని భక్తులు ప్రశంసించారు.

## భారతీయ జనతా మజ్దూర్ సెల్ (ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన మద్దిశెట్టి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భారతీయ జనతా మజ్దూర్ సెల్ (ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకొని, ఇంతకాలం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ, ముందుకు సాగుతున్న మద్దిశెట్టి సామేలు అమిత్ షా యూత్ బి గ్రేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిగా ఏప్రిల్ 30 తారీకున కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు డా. ఎస్.కె. శుక్లా మీదుగా బాధ్యతలు తీసుకొని, ముందుకు సాగుతున్న మద్దిశెట్టి సామేలు ఒకేసారి రెండు పదవులు కొనసాగించకూడని నిబంధన వలన జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు బీజేఎంసీ రాష్ట్ర పదవికి ఈరోజు రాజీనామా చేశామని, కార్యకర్తల సమక్షంలో మద్దిశెట్టి సామేలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య,పొనకా రాందాస్, మాలోత్ కోటేష్, పలగాని శ్రీనివాసరావు, సురే సీతారాములు, మాలోత్ రమేష్, గాదె సత్యనారాయణ, పరస సతీష్ బాబు, ఈసం నాగలక్ష్మి, సున్న ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

**స్ఫూర్తి కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం టాపర్లకు దావత్ ఏర్పాటు చేసి వారితో భోజనం చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా జై బీమ్ న్యూస్**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్లో బుధవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి ప్రోత్సహించుటకు గాను ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దావత్ ఇస్తానని చెప్పిన క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులను జ్ఞాపికలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ టాపర్లు, వారి తల్లిదండ్రులు అసాధారణమైన ప్రతిభ కనబడుచుటకు కష్టపడి సాధించిన లక్ష్యం, అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అందించవలసిన సాయం తప్పకుండా అందిస్తామని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహిస్తూ వాళ్ళను ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పిల్లలకు భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొనుటకు జిల్లాలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అపార అనుభవం కలిగిన వారితో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందున 10వ తరగతి ఉత్తీర్ణతలో గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకు రాగలిగామని అన్నారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఆర్ డిఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ఉప్పల్ గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ తిరుమల్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పల్ గ్రామంలో 15 కమ్యూనిటీ సిసి కెమెరాల ఏర్పాటులో భాగంగా వాటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏసిపి కాజీపేట పి.తిరుమల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామ రక్షణకు, దొంగతనాలు జరుగకుండా ఉండడానికి తొడ్పడుతాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ.హరికృష్ణ, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఎక్సైజ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



వికారాబాద్ జిల్లా నిషేధ, ఎక్సైజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టీ. శ్రీధర్ లంచం తీసుకుంటూ ఎసిబీకి చిక్కారు. మే 2వ తేదీ సాయంత్రం 4:20 గంటలకు రంగారెడ్డి యూనిట్ ఎసిబీ అధికారులు ఆయనను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ ఫిర్యాదుదారుడి టీఏ బిల్లును ప్రాసెస్ చేయడం కోసం అధికారిక సహాయం చూపిన ప్రతిఫలంగా రూ. 8,000 లంచం డిమాండ్ చేసి, తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. దీనితో సదరు అధికారి తన విధిని అనైతికంగా మరియు అవినీతిగా నిర్వహించినట్లు నిర్ధారితమైంది. ఆధికారిని పట్టుకున్న తర్వాత, ఆయన వద్ద లంచం మొత్తం సేకరించబడింది. రసాయన పరీక్షలో ఆయన కుడి చేతి వేళ్ళు పాజిటివ్‌గా రావడంతో ఆధారాలు మరింత బలపడ్డాయి. అనంతరం టీ. శ్రీధర్‌ను అరెస్ట్ చేసి, నాంపల్లి, హైదరాబాద్‌లోని స్పెషల్ జడ్జి కోర్టుకు హాజరు పరచనున్నారు . కేసు ప్రస్తుతం విచారణలో ఉంది.

**ప్రజలకు విజ్ఞప్తి..**

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో, ప్రజలు వెంటనే ఎసిబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కి కాల్ చేయాలని అధికారులు సూచించారు. అదేవిధంగా, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (%వశ్రీఖఅస్త్రుఖు౼ాజదీ%), ట్విట్టర్ (ఏ%వశ్రీఖఅస్త్రుఖుూజదీ%) ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చు. ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## కానరాని మీడియా స్వేఛ్ఛ..


ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీనపత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాకపోవడం విచారకరం. భారత స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్ధం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు.

# భారత్‌లో హ్యుందాయ్ సరికొత్త రికార్డు..




భారత మార్కెట్‌లోకి ప్రవేశించిన తర్వాత కంపెనీ ఇప్పటివరకు 90 లక్షల వాహనాలను విక్రయించింది. ఈ విక్రయాల గణాంకాలు దేశంలో హ్యుందాయ్ కార్లు ఎంతగా ఇష్టపడబడుతున్నాయో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భారతదేశంలో ఒక పెద్ద మైలురాయిని సాధించింది. కంపెనీ ఇప్పటివరకు భారతీయ మార్కెట్‌లో 90 లక్షల వాహనాలను విక్రయించింది. ఏప్రిల్ 2025లో కంపెనీ మొత్తం 60,774 వాహనాలను విక్రయించింది, వీటిలో 44,374 భారతదేశంలో, 16,400 విదేశాలలో విక్రయించబడ్డాయి. కంపెనీ త్వరలో మహారాష్ట్రలోని తలేగాంవ్‌లో కొత్త ప్లాంట్‌ను ప్రారంభించనుంది. దీనితో ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరుగుతుంది. భారతదేశంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఒక పెద్ద సాఫల్యాన్ని సాధించింది. భారత మార్కెట్‌లోకి ప్రవేశించిన తర్వాత కంపెనీ ఇప్పటివరకు 90 లక్షల వాహనాలను విక్రయించింది. ఈ విక్రయాల గణాంకాలు దేశంలో హ్యుందాయ్ కార్లు ఎంతగా ఇష్టపడబడుతున్నాయో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. కంపెనీ నిరంతరం తన అద్భుతమైన కార్లతో కస్టమర్లను ఆకర్షించడంలో విజయవంతమవుతోంది. గత నెల (ఏప్రిల్ 2025) విక్రయాల నివేదిక ప్రకారం.. హ్యుందాయ్ మొత్తం 60,774 వాహనాలను విక్రయించింది. వీటిలో 44,374 యూనిట్లు దేశీయ మార్కెట్‌లో, 16,400 యూనిట్లు ఎగుమతి చేయబడ్డాయి. హ్యుందాయ్ భారతదేశంలో మే 6, 2025న 30 సంవత్సరాల సందర్భాన్ని జరుపుకోనుంది. ఈ కాలంలో కంపెనీ మారుతి సుజుకీ తర్వాత రెండవ అతిపెద్ద కార్ కంపెనీగా గుర్తింపు పొందింది. నిరంతరం మెరుగైన ఉత్పత్తులను అందించడం, కస్టమర్ల హృదయాల్లో నమ్మకాన్ని హ్యుందాయ్ సాధించింది. ఈ సందర్భంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ.. మే 6, 2025న కంపెనీ భారతదేశంలో 30 సంవత్సరాలు పూర్తి చేసుకోనుందని తెలిపారు. భారతీయ మార్కెట్‌లో ఇప్పటివరకు 90 లక్షల వాహనాలను విక్రయించిన లక్ష్యాన్ని సాధించినందుకు తాము సంతోషిస్తున్నామని, ఇది నిజంగా ఒక పెద్ద విజయమని చెప్పారు. కంపెనీ త్వరలో మహారాష్ట్రలోని తలేగాంవ్‌లో కొత్త ప్లాంట్‌ను ప్రారంభించనుందని, దీనితో కంపెనీ ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరుగుతుందని తెలిపారు. హ్యుందాయ్ భారతదేశం కోసం వివిధ రకాల కార్లను తయారు చేస్తుంది. కంపెనీ చిన్న కార్ల నుండి ప్రీమియం సెగ్మెంట్ కార్ల వరకు దృష్టి సారిస్తుంది. ప్రస్తుతం హ్యుందాయ్ వద్ద హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్‌లో గ్రాండ్ ఐ10 నియోస్, ఐ20, ఐ20 ఎన్ లైన్ వంటి కార్లు ఉన్నాయి. అంతేకాకుండా సెడాన్ కార్లలో ఆరా, వెర్నా కూడా అందుబాటులో ఉన్నాయి. కాంపాక్ట్ ౼ాఖు సెగ్మెంట్‌లో ఎక్స్‌టర్, వెన్యూ, క్రెటా వంటి కార్లు ఉన్నాయి. అదే సమయంలో ఫ్యామిలీ క్లాస్ కోసం ఆల్కజార్ వంటి కారు కూడా అందుబాటులో ఉంది. భారతదేశంలో హ్యుందాయ్ క్రెటా ౼ాఖు అత్యధికంగా విక్రయమవుతోంది. ఇటీవల ఐ10 బ్రాండ్ 30 లక్షల యూనిట్ల విక్రయ రికార్డును సృష్టించింది. త్వరలో భారతదేశంలో కొన్ని కొత్త మోడళ్లను పరిచయం చేసేందుకు కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## ఇక 15 సెకన్లలోనే యూపీఐ చెల్లింపులు




డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే యూపీఐ చెల్లింపుల ప్రక్రియ మరింత త్వరితం కానుంది. ప్రస్తుతం ఒక్కో యూపీఐ చెల్లింపు లావాదేవీ పూర్తయ్యేందుకు 30 సెకన్లు పడుతోంది. వచ్చే నెల 16 నుంచి ఇది 15 సెకన్లకు తగ్గనుంది. దీనికి సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) గురువారం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందుకనుగుణంగా తమ వ్యవస్థలను సిద్ధం (అప్‌డేట్) చేసుకోవాలని బ్యాంకులు, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఎన్‌పీసీఐ ఆదేశించింది. మరోవైపు చెల్లింపులు, బదిలీలు, బ్యాలెన్స్ చెక్, పిన్ మార్పు వంటి ఏపీఐ రెస్పాన్స్ టైమ్‌ను బ్యాంకులు, పేమెంట్ యాప్స్ ఇక నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి. లేకపోతే చర్యలు తప్పవని ఎన్‌పీసీఐ హెచ్చరించింది. ఏటీఎం చార్జీల పెంపుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆదేశాలు గురువారం నుంచి అమలులోకి వచ్చాయి. దీని ప్రకారం ఒక నెలలో ఉచితంగా విత్‌డ్రా చేసుకునేందుకు ఇచ్చిన పరిమితి దాటితే చేసే ఒక్కో లావాదేవీపై బ్యాంకులు రూ.23 చార్జీ చేయనున్నాయి. గతంలో ఈ చార్జీ రూ.21 ఉండేది. ఒక్కో లావాదేవీపై రూ.2 పెంచుకునేందుకు బ్యాంకులను అనుమతిస్తూ మార్చి 28న ఆర్‌బీఐ సర్క్యులర్ జారీ చేసింది. కస్టమర్ల ఖాతా ఉన్న బ్యాంక్ ఏటీఎంలలో ఉచిత లావాదేవీల (ఆర్థిక, ఆర్థికేతర) పరిమితి మెట్రో నగరాల్లో అయితే నెలకి మూడు కాగా నాన్ మెట్రో నగరాల్లో అయితే ఐదుగా ఉంది.

## ఇక్కడున్నది మోడీ సర్కార్.. వేటాడి తీరుతాం

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో 26 మంది టూరిస్ట్ లను హతమార్చిన టెర్రరిస్ట్ లు ఎక్కడ దాగినా, వెదికి వేటాడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉగ్రవాద దాడి పై మొదటి సారి బహిరంగంగా ప్రసంగిస్తూ ఈ హెచ్చరిక చేశారు. టెర్రరిస్ట్ లకు ఇప్పటివరకూ తగిన శాస్తి జరగలేదని అన్నారు. పహల్గాం దాడిలో పాల్గొన్న టెర్రరిస్ట్ లనే కాదు, ఈ దాడికి కుట్రపన్నినవారినీ, మద్దతు ఇచ్చిన వారినీ ఒక్కొక్కరినీ కచ్చితంగా వెదికి వేటాడి తీరతాం ఎవరినీ వదిలిపెట్టం అని అమిత్ షా తీవ్ర ఆగ్రహంతో అన్నారు. 26 మందిని చంపడం ద్వారా మీరు గెలిచామని అనుకోకండి, ప్రతి ఒక్క రూ అంతకంటే తీవ్ర శిక్షకు గురికాక తప్పదు అని హోంమంత్రి అన్నారు. అసోం బోడో కమ్యూనిటీ నాయకుడు ఉపేంద్రనాథ్ బ్రహ్మ విగ్రహ ఆవిష్కరణ సభలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీలో ఓ రహదారికి బ్రహ్మ పేరు పెట్టారు. ఇది నరేంద్రమోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టం. ఈ దేశంలో టెర్రరిజాన్నిపూర్తిగా నిర్మూలించాలన్నదే మా సంకల్పం.. దానిని సాధించి తీరతాం అని అమిత్ షా తీవ్ర స్వరంతో అన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు. హోం మంత్రి అమిత్ షా తోపాటు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఇతర అధికారులు ఏప్రిల్ 22న టెర్రరిస్ట్ దాడిలో మరణించిన వారి ఆత్మశాంతికోసం ఒక నిముషం పాటు మౌనం పాటించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రమోద్ బోరో కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాగ్నిజెంట్‌లో 25,000 మంది ఫ్రెషర్ల హైరింగ్

ఈ ఏడాది ప్రాంగణ నియామకాల ద్వారా 20,000 మంది ఫ్రెషర్లను చేర్చుకోనున్నట్లు అమెరికాలోని న్యూజెర్సీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో ఫ్రెషర్లకు ఉద్యోగాలివ్వనున్నట్లు కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ ఎస్ వెల్లడించారు. బలమైన మానవ వనరుల వ్యవస్థ నిర్మాణంతో పాటు గడిచిన రెండేళ్లలో పెరిగిన మేనేజ్డ్ సర్వీసెస్ ప్రాజెక్టులు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్‌కు మద్దతుగా ఫ్రెషర్ల నియామకాలను పెంచాలనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం కంపెనీ ఫ్రెషర్ల నియామకాలతో పాటు ఏఐ ద్వారా ఉత్పాదకత పెంపు, మానవ వనరులను మరింత మెరుగ్గా వినియోగించుకోవడంపై దృష్టి సారించిందన్నారు. ఈ మార్చి 31 నాటికి కాగ్నిజెంట్‌లో మొత్తం 3,36,300 మంది ఉద్యోగులున్నారు. అందులో 85 శాతానికి పైగా కంపెనీకి చెందిన భారత కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. త్రైమాసిక ఆదాయం 510 కోట్ల డాలర్లు: మార్చితో ముగిసిన త్రైమాసికంలో కాగ్నిజెంట్ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 7.45 శాతం పెరిగి 510 కోట్ల డాలర్లకు చేరింది. ఈ ఏడాది మొత్తానికి ఆదాయ వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 2.6-5.1 శాతం నుంచి 3.9-6.4 శాతానికి పెంచింది. 2025లో మొత్తం 2050-2,100 కోట్ల డాలర్ల రాబడి నమోదు కావచ్చని సంస్థ అంచనా వేసింది.




## తాత్కాలిక అధ్యక్ష పదవికి హాన్ డక్‌సూ రాజీనామా

సియోల్ : దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు హాన్ డక్‌సూ గురువారం ప్రకటించారు. వచ్చే నెల జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఆయన పోటీ చేయనున్నట్లు తెలిపారు. దేశం కోసం గొప్ప బాధ్యతను స్వీకరించేందుకు తాను రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు హాన్ టెలివిజన్ ప్రసంగంలో పేర్కొన్నారు. డిసెంబర్‌లో మార్షల్ లా విధించడంతో మాజీ అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్‌ను అభిశంసనను ఎదుర్కొన్నారు. దేశంలో నెంబర్ 2 పదవి అయిన ప్రధానిగా ఉన్న హాన్ తాత్కాలిక అధ్యక్షులుగా నియమితులయ్యారు. హాన్ శు క్రవారం నుండి తన అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని స్థానిక మీడియా తెలిపింది. ప్రతిపక్ష లిబరల్ డెమొక్రటిక్ పార్టీ నేత లీ జే-మ్యుంగ్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# చెత్త ఆటతో తేలిపోయిన చెన్నై

ఐపిఎల్‌లో కళ్లు చెదిరే రికార్డు కలిగిన చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె) సీజన్ 2025లో మాత్రం చెత్త ఆటతో అభిమానులను పూర్తిగా నిరాశ పరిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి సిఎస్‌కె పేలవమైన ఆటతో తేలిపోయింది. వరుస ఓటములతో ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి ముంబై ఇండియన్స్ ఓడించి చెన్నై టైటిల్ వేటకు శ్రీకారం చుట్టింది. కానీ తర్వాతి మ్యాచుల నుంచి చెన్నై ఆట పూర్తిగా మారిపోయింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో చెత్త ప్రదర్శనతో వరుస ఓటములను చవిచూసింది. ఇతర జట్లతో పోల్చితే సిఎస్‌కె బ్యాటింగ్, బౌలింగ్ అంశాల్లో చాలా బలంగా ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బ్యాటర్లు, బౌలర్లు జట్టులో ఉన్నారు. అయినా చెన్నైకి చేదు అనుభవం తప్పలేదు. రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి, శివమ్ దూబె, రుతురాజ్ గైక్వాడ్, దీపక్ హుడా, సామ్ కరన్, మహేంద్ర సింగ్ ధోనీ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. ఇంత మంది స్టార్లు జట్టుకు అందుబాటులో ఉన్నా ఫలితం లేకుండా పోయింది. ఆటగాళ్లు తమవంతు పాత్రను సమర్థంగా పోషించక పోవడం చెన్నై దుస్థితికి కారణమని చెప్పాలి. రచిన్ రవీంద్ర ఆరంభంలో బాగానే ఆడినా తర్వాత తేలిపోయాడు. కెప్టెన్ రుతురాజ్ గాయం వల్ల టోర్నమెంట్ నుంచి అర్ధాంతరంగా తప్పుకోవాల్సి వచ్చింది. ధోనీ కూడా తన మార్క్ ఆటను కనబరచలేక పోయాడు. అతను కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినా జట్టుకు పెద్దగా ప్రయోజనం దక్కలేదు. జడేజా, అశ్విన్, దూబె తదితరులు తమ స్థాయికి తగ్గ ఆటను కనబరచలేక పోయారు. ఇక త్రిపాఠి, హుడాలు పూర్తిగా నిరాశ పరిచారు. కనీసం ఒక్క మ్యాచ్‌లో కూడా జట్టుకు అండగా నిలువలేక పోయారు. వీరి వైఫల్యం జట్టుపై బాగానే ప్రభావం చూపింది. హుడా, దీపక్‌లు చెత్త ఆటతో జట్టుకు భారంగా మారారు. ప్రపంచ శ్రేణి ఆల్‌రౌండర్ సామ్ కరన్ కూడా పూర్తిగా తేలిపోయాడు. బంతితో, బ్యాట్‌తో జట్టును ఆదుకోలేక పోయాడు. ఇలా కీలక ఆటగాళ్లందరూ తేలిపోవడంతో చెన్నై నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించక తప్పలేదు.



## భారత్‌కు మరో నాలుగు స్వర్ణాలు



ఆసియా అండర్-15, 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ బాక్సర్లు సత్తా చాటారు. గురువారంతో ముగిసిన ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో మరో నాలుగు స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. ఈ నాలుగు స్వర్ణ పతకాలు బాలికల విభాగంలోనే దక్కాయి. 46కిలోల విభాగంలో ఖుషీ చంద్ 3-2పాయింట్ల తేడాతో మంగోలియాకు చెందిన అల్టానుంజుల్‌ను చిత్తుచేసి బంగారు పతకం చేజిక్కించుకుంది. 50కిలోల విభాగంలో అహనా శర్మ, 54 కిలోల విభాగంలో జన్నత్ ఉజ్బెకిస్తాన్ బాక్సర్లను 5-0పాయింట్లతో చిత్తుచేశారు. ఇక 80కిలోలకు పైబడిన విభాగంలో అషికా జోర్డాన్‌కు చెందిన జనాను ఓడించి భారత్‌కు 15వ స్వర్ణ పతకాన్ని ఖాయం చేసింది. అలాగే అండర్-17 విభాగంలో 60కిలోల విభాగంలో సిమ్రన్‌జీత్ కౌర్, 63కిలోల విభాగంలో హర్షిక ఫైనల్లో ఓడి రజత పతకాలను దక్కించుకున్నారు. చివరిరోజు భారత్‌కు నాలుగు స్వర్ణ, రెండు రజత పతకాలతో సహా మరో ఐదు కాంస్య పతకాలు దక్కాయి. దీంతో ఈ టోర్నీలో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 43కు చేరింది. ఈ క్రమంలోనే భారత్ పతకాల పట్టికలో 2వ స్థానంలో నిలిచింది. ఇక కజకిస్తాన్ జట్టు అగ్రస్థానంతో, ఉజ్బెకిస్తాన్ జట్టు మూడో స్థానంలో ముగించాయి.

## ముంబైకి వరుసగా ఆరో విజయం



ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసు నుంచి రాజస్థాన్ రాయల్స్ కూడా వెనుదిరిగింది. గుజరాత్‌పై వారెవా.. అనే రీతిలో చెలరేగిన ఈ జట్టు తమ తర్వాతి మ్యాచ్‌లోనే పూర్తిగా చేతులెత్తేసింది. అటు బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌లోనూ విఫలమై ముంబై ఇండియన్స్ చేతిలో 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. దీంతో ఈ జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకొంది. అటు తొలి ఐదు మ్యాచుల్లో నాలుగింటిని కోల్పోయిన ముంబై ఇండియన్స్.. ఆ తర్వాత వరుసగా ఆరో విజయాన్ని ఖాతాలో వేసుకోవడం విశేషం. అలాగే 14 పాయింట్లతో పట్టికలో టాప్‌నకు చేరింది. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 2 వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్లు రికెల్టన్ (61), రోహిత్ (53) అర్ధసెంచరీలు సాధించగా సూర్యకుమార్ (48 నాటౌట్), హార్దిక్ (48 నాటౌట్) వేగం కనబర్చారు. ఆ తర్వాత ఛేదనలో రాజస్థాన్ 16.1 ఓవర్లలో 117 పరుగులకు కుప్పకూలింది. ఆర్చర్ (30) టాప్ స్కోరర్. కర్ణ్, బౌల్ట్‌లకు మూడేసి, బుమ్రాకు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రికెల్టన్ నిలిచాడు. తమ చివరి మ్యాచ్‌లో 210 పరుగులను 15.5 ఓవర్లలోనే పూర్తి చేసిన రాజస్థాన్.. ఈసారి 217 పరుగుల ఛేదనలో అతికష్టంగా 100 పరుగులను దాటించి 16.1 పరుగులకే కుప్పకూలింది. కానీ అంతకుముందు ఈ లక్ష్య ఛేదనలో 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ పటిష్ట బౌలింగ్ లైనప్ కలిగిన ముంబైని ఎలా ఎదుర్కొంటాడోనని అంతా ఎదురుచూశారు. కానీ ఎలాంటి అద్భుతాలూ జరుగలేదు. తొలి ఓవర్‌లోనే వైభవ్‌ను పేసర్ చాహర్ డకౌట్‌గా పంపి ఆర్ఆర్‌కు షాకిచ్చాడు. ఇక రెండు సిక్సర్లతో జోరు మీదున్న జైస్వాల్ (13), రాణా (9)లను బౌల్ట్ అవుట్ చేయగా.. ఆ తర్వాత బుమ్రా వరుస బంతుల్లో పరాగ్ (16), హెట్‌మయెర్ (0)ల పనిబట్టాడు. దీంతో ఐదు ఓవర్లు కూడా పూర్తి కాకుండానే రాజస్థాన్ 47/5 స్కోరుతో నిలిచింది. అయినా పవర్‌ప్లేలో జట్టు 62 పరుగులు సాధించడం గమనార్హం. మిగిలిన ఆటగాళ్లను కూడా ముంబై బౌలర్లు చకచకా అవుట్ చేయడంతో 12 ఓవర్లలోనే 91/9 స్కోరుతో నిలిచింది. చివర్లో ఆకాశ్ (4 నాటౌట్)ను అండగా చేసుకుని ఆర్చర్ చెలరేగడంతో కనీసం వంద పరుగులైనా దాటగలిగింది. 17వ ఓవర్ తొలి బంతికి ఆర్చర్‌ను బౌల్ట్ అవుట్ చేయడంతో 23 బాల్స్ ఉండగానే ఆర్ఆర్ ఆట ముగిసింది.

## ఉత్తర కొరియా, రష్యాల మధ్య

### మొదటి రోడ్డు వంతెన నిర్మాణం ప్రారంభం



మాస్కో : ఉత్తర కొరియా, రష్యాల మధ్య మొదటి రోడ్ లింక్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు ఇరు దేశాలు గురువారం ప్రకటించాయి. సరిహద్దు నదిపై వంతెనను నిర్మించడం పధాన అభివృద్ధి పరిణామమని, దీనివల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత విస్తరిస్తాయని రెండు దేశాలు పేర్కొన్నాయి. వీడియో లింక్ ద్వారా ఇరు దేశాల ప్రధానులు పాక్ థె సాంగ్, మిఖాయిల్ మిషుస్తిన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గన్నారని మీడియా వర్గాలు తెలిపాయి. ద్వైపాక్షిక సంబంధాలలో ఈ వంతెన నిర్మాణమనేది ఒక చారిత్రక కట్టడంగా గుర్తుండిపోతుందని పాక్ థేసాంగ్ వ్యాఖ్యానించగా, రష్యా -ఉత్తర కొరియా సంబంధాలకు ఇది ఒక మైలురాయి వంటిదని మిఖాయిల్ వ్యాఖ్యానించారు. గురువారం ఇరు దేశాలు వాటి సరిహద్దు నగరాల్లో ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించాయి. కిలోమీటరు పొడవు వుండే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ఇరు దేశాలు తెలిపాయి. ఈ బ్రిడ్జి, ఇరు దేశాల ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడంతో పాటు పర్యాటకాన్ని కూడా వ్యాప్తి చేస్తుందని తెలిపాయి. ఇప్పటికే ఇరు దేశాలను కలుపుతూ ఒక రైల్వే బ్రిడ్జి వుండగా, వైమానిక సేవలు కూడా కొనసాగుతున్నాయి. రష్యా మరియు చైనాల మధ్య ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి ప్రవహించే తుమెన్ నదిపై ఆటోమొబైల్స్ కోసం వంతెనను నిర్మించడానికి ఇరు దేశాలు గతేడాది జూన్‌లో అంగీకరించాయి.

## విమర్శకుల నోళ్లు మూయించిన రోహిత్..

"ఏమీ మారలేదు, అంతా ఒకేలా ఉంది. నా పని బ్యాటింగ్ చేయడమే. నేను కెప్టెన్‌గా ఉన్నప్పుడు కూడా, నా మొదటి పాత్ర బ్యాట్స్‌మన్‌గా, తరువాత కెప్టెన్‌గా ఉండేది. బ్యాట్స్‌మన్‌గా, నేను మ్యాచ్‌లను గెలవాలి. ఇప్పుడు నేను కెప్టెన్‌ని కానందున, నా పని జట్టుకు పరుగులు సాధించడం, మ్యాచ్‌లను గెలిపించడమే. అవసరమైన చోట నేను సహాయం చేస్తాను" అంటూ రోహిత్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025లో గురువారం ముంబై ఇండియన్స్ రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. హాఫ సెంచరీతో అలరించాడు. అయితే, అంతకుముందు ఫామ్‌లేమితో బాధపడ్డాడు. ఫామ్‌లో లేనప్పుడు విమర్శలు కూడా ఎదుర్కొన్నాడు. ఐపీఎల్ సీజన్‌లో 500-600 పరుగులు చేయనందుకు హిట్‌మ్యాన్‌పై కొంతమంది మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ముంబై మాజీ కెప్టెన్ విమర్శకుల నోళ్లు మూయించేందుకు ఓ కీలక ప్రకటన చేశాడు. ఈ అనుభవజ్ఞుడైన కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ తన సొంత రికార్డుల కంటే ట్రోఫీలు తనకు చాలా ముఖ్యమైనవంటూ చెప్పుకొచ్చాడు. ఎన్ని పరుగులు కావాలంటే అన్ని పరుగులు చేయవచ్చని నేను మొదటి నుంచి చెబుతూనే ఉన్నాను, కానీ వాటి విలువ జట్టు టోర్నమెంట్ గెలిచినప్పుడు మాత్రమే ఉంటుందని ఇచ్చిపడేశాడు. భారత వన్డే, టెస్ట్ కెప్టెన్ మాట్లాడుతూ, నేను 600-700 పరుగులు చేసినప్పుడు నాకు ఒక టోర్నమెంట్ ఉంటుంది. కానీ మా జట్టు టైటిల్ గెలవలేనప్పుడు అవన్నీ వృథానే అంటూ తేల్చిపారేశాడు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో రోహిత్ మాట్లాడుతూ, '2019 ప్రపంచ కప్‌లో, నేను 5 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ సహాయంతో 648 పరుగులు చేశాను. కానీ, సెమీ-ఫైనల్స్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయిన తర్వాత మేం టోర్నమెంట్ నుండి నిష్క్రమించాం. ఒకే సెషన్‌లో ఇన్ని పరుగులు సాధించడం నా లక్ష్యం కాదు. నేను గెలవాలని కోరుకుంటున్నాను. నేను ఎల్లప్పుడూ నా ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని కోరుకుంటుంటాను' అని తెలిపాడు. ముంబై ఇండియన్స్ చరిత్రలో, ఏ బ్యాట్స్‌మన్ ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకున్నప్పుడల్లా, ఆరెంజ్ క్యాప్ గెలవలేదంటూ విమర్శకుల నోరు మూయించేలా రోహిత్ ఆన్సర్ ఇచ్చాడు. వ్యక్తిగత ప్రదర్శన ట్రోఫీగా మారదంటూ ఎత్తి చూపాడు. 'నా 30 పరుగులు జట్టు విజయానికి సహాయపడుతున్నాయని నేను చెప్పడం లేదు' అని మాజీ ఎంఐ కెప్టెన్ అన్నారు. జట్టుకు ప్రయోజనం చేకూర్చేలా ఏదైనా అందించడంపైనే నా దృష్టి ఉంటుందని చెప్పుకొచ్చాడు. ఇంతకుముందు నేను పరుగులు సాధించాలని అనుకునేవాడిని. కానీ, ఇప్పుడు అలా కాదు. ఎంఐ ట్రోఫీ గెలిచినప్పుడల్లా, మా జట్టు నుంచి ఏ ఆటగాడూ ఆరెంజ్ క్యాప్ గెలవలేకపోయాడని తెలిపాడు. దీంతో పాటు, కెప్టెన్సీని విడిచిపెట్టిన తర్వాత కూడా ఏమీ మారలేదని రోహిత్ తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఏమీ మారలేదు, అంతా ఒకేలా ఉంది. నా పని బ్యాటింగ్ చేయడమే. నేను కెప్టెన్‌గా ఉన్నప్పుడు కూడా, నా మొదటి పాత్ర బ్యాట్స్‌మన్‌గా, తరువాత కెప్టెన్‌గా ఉండేది. బ్యాట్స్‌మన్‌గా, నేను మ్యాచ్‌లను గెలవాలి. ఇప్పుడు నేను కెప్టెన్‌ని కానందున, నా పని జట్టుకు పరుగులు సాధించడం, మ్యాచ్‌లను గెలిపించడమే. అవసరమైన చోట నేను సహాయం చేస్తాను. మా గత 3-4 సీజన్‌లు బాగా లేవు. అది మనం మార్చుకోవాల్సిన విషయం. దీని గురించి మేం మాలో వివరంగా చర్చించుకున్నాం. తప్పులు పునరావృతం కాకూడదు. మేం చాలా మంచి దశలో ఉన్నాం. ఈ సీజన్ మాకు మంచిది అవుతుంది" అని తెలిపాడు.




## రోహిత్, రికెల్టన్ అర్ధసెంచరీలు



వరుస విజయాలతో ప్రత్యర్థి జట్లకు వణికిస్తున్న ముంబయి జట్టు జైపూర్‌లోనూ రాజస్తాన్‌పై అదరగొట్టింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, రికెల్టన్ అర్ధసెంచరీలకి తోడు.. కెప్టెన్ హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి 217పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ జట్టు 16.1ఓవర్లలో 117పరుగులకే కుప్పకూలింది. బౌల్ట్, కరణ్ శర్మకు మూడేసి, బుమ్రాకు రెండు, దీపక్ చాహర్, హార్దిక్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయిని ఓపెనర్లు ఆదుకున్నారు. రికెల్టన్(61బీ 38బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు), రోహిత్ శర్మ(53బీ 36బంతుల్లో 9ఫోర్లు) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 116పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ జోడీని రాజస్తాన్ బౌలర్ తీక్షణ విడదీశాడు. ఆ తర్వాత కెప్టెన్ రియాన్ పరాగ్.. రోహిత్ శర్మను ఔట్ చేయడంతో ముంబయి జట్టు 123పరుగుల వద్ద రెండో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(48బీ 23బంతుల్లో 4ఫోర్లు, 3సిక్సర్లు), హార్దిక్(48బీ 23బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్) మరో వికెట్ కోల్పోకుండా ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. వీరు 3వ వికెట్‌కు ఏకంగా 94పరుగులు జతచేసి ముంబయి జట్టు 200కు పైగా పరుగులు చేసేందుకు దోహదపడ్డారు. దీంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 217పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు తీక్షణ, రియాన్ పరాగ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. భారీ ఛేదనలో భాగంగా రాజస్తాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రెండో బంతికి డకౌట్ కాగా.. జైస్వాల్ 13 పరుగులు చేశాడు. లోయర్ ఆర్డర్‌లో ఆర్చర్(30) మినహా మిగిలిన ఏ ఒక్క బౌలర్ రాణించలేకపోయాడు. ఈ గెలుపుతో ముంబయి జట్టు 14పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది.

## సృజనాత్మకతకు పెద్ద పీట!




ముంబయి : 'సృజనాత్మక బాధ్యత'కు పెద్దపీట వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మానవతావాద వ్యతిరేక ఆలోచనల నుండి యువతరాన్ని కాపాడుకోవాల్సిన అవసరం చాలా వుందని ఆయన పేర్కొన్నారు. ఈనాడు ప్రజల జీవితాల్లో సాంకేతిక పరిజ్ఞానం చాలా కీలక పాత్ర పోషిస్తోందని, అందువల్ల మానవుల్లో సున్నితత్వాన్ని కాపాడుకోవడానికి అదనపు కృషి అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు. "స్టోరీ టెల్లింగ్ (కథలు చెప్పడం)కు కొత్త మార్గాల కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తున్న వేళ ప్రపంచం కోసం భారత్‌లో సృష్టించేందుకు ఇదే సరైన సమయం" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్) 2025ను ప్రధాని గురువారం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా సృష్టికర్తలు, కథకులు (స్టోరీ టెల్లర్స్), ఆవిష్కర్తలు, విధాన రూపకర్తలను ఏకం చేసే పరివర్తనా వేదికగా వేవ్స్ సదస్సును ఆయన అభివర్ణించారు. దాదాపు 30 దేశాల నుండి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన ఆడిటోరియంలో ప్రధాని మాట్లాడుతూ ప్రతిభ, సృజనాత్మకతకు సంబంధించి ఒక అంతర్జాతీయ వ్యవస్థకు వేవ్స్ వేదికగా పునాది వేయాలని అన్నారు. మన భారతీయ కథల్లో శాస్త్రీయ పరిజ్ఞానం, కల్పనలు, ధైర్యసాహసాలు అన్నీ వుంటాయని, వైవిధ్యభరితమైన వాటిని ప్రపంచ ప్రజల ముందుంచడమే వేవ్స్ అతిపెద్ద బాధ్యత అని ప్రధాని పేర్కొన్నారు. భారత స్ఫూర్తిని ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్లడంలో భారతీయ సినిమా విజయం సాధించిందని చెప్పారు. రష్యాలో రాజ్‌కపూర్ వారసత్వం నుండి, కేన్స్‌లో సత్యజిత్ రే ప్రతిభ, ఆస్కార్స్‌లో ట్రిపుల్ ఆర్ ఘన విజయం ఇంతకంటే ఎక్కువ విషయాలే చెబుతాయని వ్యాఖ్యానించారు.

# థియేటర్లు నిండుతున్నాయి

సరైన సినిమా రాక ప్రేక్షకులు థియేటర్లకు దూరమై గత నెల రోజులుగా డిస్ట్రిబ్యూషన్ వర్గం చూస్తున్న నరకం అంతా ఇంతా కాదు. కొన్ని చోట్ల సింగల్ స్క్రీన్లు మూసేసే పరిస్థితి. కనీసం జీతాలు ఇచ్చేంత కలెక్షన్ రాకపోతే వాటి యాజమాన్యం అంతకన్నా ఏం చేస్తుంది. కానీ హిట్ 3 ది థర్డ్ కేస్ వాతావరణాన్ని మార్చేసింది. రెండు మూడు రోజుల ముందు నుంచే అడ్వాన్స్ బుకింగ్స్ లో భారీ ఫిగర్లు నమోదు చేసిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ఉదయం ఆట నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బయ్యర్లు ఊపిరి పీల్చుకుంటున్నారు. చాలా చోట్ల షోలు ఫుల్ అయిపోయి అదనంగా జోడించాల్సిన అవసరంలో ఏ మాత్రం అవకాశం ఉన్నా సర్దుబాటు చేస్తున్నారు,. ఇవాళ నిర్వహించిన చిన్న ప్రెస్ మీట్ లో దిల్ రాజు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ప్రేక్షకులు వస్తారా రారా అని టెన్షన్ పడుతున్న టైంలో హిట్ 3 ఆక్సీజెన్ అయ్యిందని, బ్లాక్ బస్టర్ టాక్ తో అంతకంతా పెరుగుతూ పోతోందని నానితో సంతోషాన్ని పంచుకున్నారు. నాని మాట్లాడుతూ నా జడ్జ్ మెంట్ మరోసారి నిజమని రుజువు చేసినందుకు కృతజ్ఞతలు చెప్పాడు. పోటీ అవుతుందనుకున్న రెట్రోకి తెలుగులో ఆశాజనకమైన టాక్ లేదు. డీసెంట్ ఆక్యుపెన్సీలు కనిపించాయి కానీ అవి వీకెండ్ వరకు ఎంత శాతం స్థిరంగా ఉంటాయనేది చెప్పలేం. హిట్ 3 ఓవర్ ఫ్లోస్ పలుచోట్ల రెట్రోకు ఉపయోగపడుతున్న వైనం సుస్పష్టం. మొత్తానికి హిట్ 3కి వచ్చిన రెస్పాన్స్ కి అందరూ హ్యాపీనే. కాకపోతే దీన్ని ఇలాగే నిలబెట్టుకుంటూ రెండో వారం కూడా కొనసాగించాలి. ఏపీలో టికెట్ రేట్లు పెంచిన ప్రభావం ఏమంత నెగటివ్ కాలేదు. ఇచ్చిన రేటుకి న్యాయం జరిగిందని ఆడియన్స్ ఫీలవుతున్నారు.



## షారుఖ్ సూపర్ ఐడియా



జనాలు థియేటర్లకు రావడాన్ని తగ్గించడం వెనుక కారణం క్వాలిటీ కంటెంట్ లేకపోవడమే కావొచ్చు కానీ అంతకన్నా సీరియస్ గా చూడాల్సిన సమస్య మరొకటి ఉంది. అదే టికెట్ రేట్లు, స్నాక్స్ ధరలు. గత కొన్నేళ్లుగా థియేటర్ ఎక్స్ పీరియన్స్ చాలా ఖరీదుగా మారిపోయింది. ముఖ్యంగా మల్టీప్లెక్సులు వచ్చాక వీటి వ్యయం తట్టుకోలేక మధ్య తరగతి జనాలు ఓటిటి, పైరసీకి అలవాటు పడ్డారు. ఇది బాలీవుడ్ వ్యాపారాన్ని తీవ్రంగా పట్టి పీడిస్తోంది. అందుకే అప్పుడప్పుడు 99 రూపాయల టికెట్లు, వన్ ప్లస్ వన్ ఆఫర్లు ఇస్తూ ఉంటారు. అయినా సరే పరిస్థితి ఏమంత మెరుగ్గా లేదు. దీనికి షారుఖ్ ఖాన్ ఒక సూపర్ ఐడియా ఇచ్చాడు. తాజాగా జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ 2025లో అతిథిగా పాల్గొన్న షారుఖ్ ఖాన్ ఒక ప్రతిపాదన తెచ్చాడు. ప్రతి ఊరిలో చీప్ థియేటర్లు ఉండాలని, వాటిలో భాషతో సంబంధం లేకుండా భారతీయ చిత్రాలు ప్రదర్శించాలని, టికెట్ రేట్లు అందుబాటులో ఉండేలా చూసుకుంటే ఫుట్ ఫాల్స్ పెరుగుతాయని వివరించాడు. షారుఖ్ అన్నదాంట్లో లాజిక్ ఉంది. సగటున 200 నుంచి 500 రూపాయల మధ్యలో మల్టీప్లెక్స్ టికెట్ రేట్లు ఉంటున్నాయి. పుష్ప, ఆర్ఆర్ఆర్, కల్కి లాంటి ప్యాన్ ఇండియా మూవీస్ అయితే ఓకే కానీ మార్కెట్ తక్కువగా ఉండే కొందరు టయర్ 2 హీరోలకు సైతం ఈ పద్ధతినే ఫాలో అవుతున్నారు నిర్మాతలు. దీని వల్ల కామన్ మ్యాన్ దూరమైపోయాడు. ఒకవేళ షారుఖ్ అన్నట్టు వంద లోపే టికెట్లు అమ్మేలా సాధారణ వసతులు ఉన్న సింగల్ స్క్రీన్లు ఏర్పాటు చేస్తే హిట్టు ఫ్లాపుతో సంబంధం లేకుండా ఎక్కువ జనాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఐడియా అయితే చెప్పాడు.


## మావయ్య నాకు స్ఫూర్తి



ఏ ముహూర్తంలో మొదలయ్యిందో కానీ మెగా ఫ్యాన్స్, అల్లు అభిమానుల మధ్య తరచు ఆన్ లైన్ గొడవలు జరగడం చూస్తూనే ఉన్నాం. డిజె ఈవెంట్లో చెప్పను బ్రదర్ తో మొదలైన ఈ రచ్చ పుష్ప 2ని టార్గెట్ చేసుకునే దాకా వచ్చింది. గత కొన్నేళ్లుగా ఉద్దేశపూర్వకంగానే బన్నీ ఎక్కడా చిరంజీవి ప్రస్తావన తేవడం లేదని, తనకు ఎవరి మద్దతు అవసరం లేదనే తరహాలో ప్రవర్తిస్తున్నాడని మెగా ఫ్యాన్స్ చేసే కామెంట్. అలాంటిదేమి లేదు, సందర్భం వచ్చినప్పుడు మావయ్య మీద ప్రేమను ఐకాన్ స్టార్ ప్రదర్శిస్తూనే ఉంటాడని ఇటువైపు నుంచి వచ్చే కౌంటర్. తాజాగా జరిగిన వేవ్స్ సమ్మిట్ 2025లో దీనికి చెక్ పెట్టే ప్రయత్నం చేశాడు బన్నీ. స్టేజి మీద ఉన్న యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తనకు గొప్ప స్ఫూర్తి ఇచ్చిన వాళ్లలో మావయ్య మెగాస్టార్ చిరంజీవి ఒకరని, ఆయన ప్రభావం నామీద చాలా బలంగా పని చేసిందని చెప్పుకొచ్చాడు. ఈ మాటలు చెబుతున్నప్పుడు సభికుల నుంచి చప్పట్లు వినిపించడం విశేషం. ఇప్పుడీ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. పుష్ప 2కి సంబంధించి సంధ్య థియేటర్ దుర్ఘటన జరిగినప్పుడు బన్నీ స్వయంగా చిరంజీవి ఇంటికి వెళ్లి జరిగిందంతా వివరించి ఫోటో కూడా తీసుకొచ్చాడు. తర్వాత మళ్ళీ ఈ కలయిక జరగలేదు. ఇప్పుడు వేవ్స్ లో అల్లు అర్జున్ తానుగా చిరు గురించి గొప్పగా చెప్పడం గమనించాల్సిన విషయం. దీన్ని బట్టి అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే హీరోలు బంధుత్వం ఉన్నా లేకపోయినా అందరూ ఒకటే. పైకి ఫ్యాన్స్ ఏదో విభేదాల పేరుతో ఆన్ లైన్ వార్స్ చేసుకుంటారు కానీ అలాంటివి స్టార్ల మధ్య ఉండవు. మెగా అల్లు కుటుంబాలు కలిసి ఎన్నో పండగలు చేసుకున్నాయి.

## మే వచ్చినా మౌనంలోనే వీరమల్లు

మే నెల వచ్చేసింది. ఇంతకు ముందు చెప్పిన ప్రకారం తొమ్మిదో తేదీ రావాల్సిన హరిహర వీరమల్లు నిర్మాణ సంస్థ చెప్పకుండానే తనంతట తానే వాయిదా పడిపోయింది. దాని స్థానంలో సింగిల్, శుభం వస్తున్నాయి. సరే పోనీ రెండు మూడు వారాలు ఆలస్యంగా అయినా వస్తుందా అంటే ఆ సూచనలూ కనిపించకపోవడం ఫాన్స్ లో ఆందోళన రేపుతోంది. పవన్ కళ్యాణ్ ఇవ్వాల్సిన నాలుగైదు రోజుల డేట్లకు ఏదో ఒక అడ్డంకులు వస్తూనే ఉన్నాయి. రాజకీయ కార్యకలాపాల్లో బిజీగా ఉన్న పవన్ షూటింగ్ కు సరిపడా కాల్ షీట్స్ ఇవ్వలేకపోవడం రిలీజ్ డేట్ నిర్ణయం మీద తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఈ లెక్కన మేలో లేదంటే నెక్స్ట్ ఆప్షన్ జూనే. అదైనా పక్కాగా ఫిక్స్ చేసుకుని ఎలాంటి పోస్ట్ పోన్లు లేకుండా విడుదల తేదీ ప్రకటిస్తే అభిమానులు రిలాక్స్ అవుతారు. అసలే ఇంత పెద్ద ప్యాన్ ఇండియా మూవీకి బజ్ లేకపోవడం కొనాలని చూస్తున్న బయ్యర్ల మదిలో సవాలక్ష అనుమానాలు రేపుతోంది. పోనీ ఏదైనా ట్రైలర్ లాంటి ప్రమోషన్ కంటెంట్ తో వాటికి చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారా అంటే అదీ లేదు. దర్శకుడు జ్యోతి కృష్ణ పోస్ట్ ప్రొడక్షన్ లో బిజీగా ఉన్నాడు. నిర్మాత ఏఎం రత్నం అసలు బయట కనిపించడమే మానేశారు. పోనీ కీరవాణిని ఏమైనా అడుగుదామా అంటే దర్శనం అపురూపమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో హరిహర వీరమల్లుని త్వరగా తీసుకురావడం ఎలాగో అంతు చిక్కడం లేదు. జూన్ 20, 27 తేదీల్లో కుబేర, కన్నప్ప లాంటి ప్యాన్ ఇండియా సినిమాలున్నాయి. వాటిని డిస్టర్బ్ చేయడం న్యాయం కాదు. సో మొదటి రెండు వారాల్లో రావడం మంచి నిర్ణయం అవుతుంది. లేదూ జూలైకు వెళ్లే ఆప్షన్ కూడా చూడొచ్చు.



## ‘శుభం’కు అగ్రసంస్థల చేయూత

సమంత నిర్మాతగా మారి శుభం అనే చిన్న సినిమా తీసింది. మే 9 రిలీజ్. అందరూ కొత్తోళ్లే. దర్శకుడు ప్రవీణ్ ఇంతకు ముందు నెట్ ఫ్లిక్స్ కోసం సినిమా బండి తీస్తే మంచి పేరు తీసుకొచ్చింది. శుభం ట్రైలర్ చూశాక జనం కాసింత నవ్వుకున్నారు కానీ ఖచ్చితంగా థియేటర్లకు వెళ్లాలనే రేంజ్ లో ఆసక్తి పెంచలేకపోయిన మాట వాస్తవం. ముందు సస్పెన్స్ గా పెడదామనుకున్న సమంత క్యామియోని ఇందులోనే రివీల్ చేశారు. కారణం బిజినెస్ యాంగిల్. ఎంత సామ్ ప్రొడ్యూసర్ అయినా కేవలం కొత్త మొహాల మీద బిజినెస్ జరగడం కష్టం. అందులోనూ హిట్ 3 వచ్చిన ఎనిమిది రోజులకు థియేటర్లకు రావడమంటే రిస్క్ ఉంటుంది. సరే బజ్ సంగతి ఎలా ఉన్నా శుభం కోసం అగ్ర డిస్ట్రిబ్యూషన్ సంస్థలు తలో చేయి వేస్తున్నాయి. నైజాం పంపిణీ బాధ్యతను మైత్రి తీసుకోగా ఏసి సీడెడ్ కోసం సురేష్ బాబు ముందుకొచ్చారు. ఫలితంగా శుభంకు చెప్పుకోదగ్గ థియేటర్లు దక్కుతాయి. రిలీజ్ ఛార్ట్ లో మంచి స్క్రీన్లు కనిపిస్తాయి. దీని ద్వారా ప్రేక్షకుల్లో అటెన్షన్ తెచ్చే ప్రయత్నాలు పెంచుకోవచ్చు. ఒకరకంగా సామ్ కు ఇదంతా బలమైన సపోర్ట్ కానుంది. పాజిటివ్ టాక్ వస్తే వీటి మద్దతు మరింత బలమై రెండో వారంలో థియేటర్లు హోల్డ్ చేసుకోవడానికి ఉపయోపడుతుంది. తద్వారా బ్రేక్ ఈవెన్ దాటేసి లాభాలు అందుకోవడానికి ఛాన్స్ ఉంటుంది. కాకపోతే శుభంకి పోటీ పరంగా రిస్క్ లేకుండా అయితే ఉంది. శ్రీవిష్ణు సింగిల్ మీద బజ్ పెరుగుతోంది. ట్రైలర్ వచ్చాక యూత్ దృష్టి దాని వైపు వెళ్ళింది. జగదేకవీరుడు అతిలోకసుందరిని భారీ ఎత్తున 2డి, 3డి లో రీ రిలీజ్ చేస్తున్నారు. వైజయంతి సంస్థ కాబట్టి వీళ్ళ ప్లానింగ్ ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. సో శుభంకు సూపర్ హిట్ టాక్ వస్తేనే వీటిని తట్టుకుంటుంది.



## మెగా ఫ్యామిలీలోకి కొత్త మెంబర్

టాలీవుడ్లో ఒక సెలబ్రెటీ జంట తల్లిదండ్రులు కాబోతున్నారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. చాలామంది ఆ జంట అక్కినేని నాగచైతన్య–శోభిత ధూళిపాళ్లనే అంటూ వారి ఫొటోలు పెట్టి శుభాకాంక్షలు చెప్పడం మొదలుపెట్టారు. పెళ్లయిన కొన్ని నెలలకే గుడ్ న్యూస్ చెప్పేశారే అంటూ ఆశ్చర్యపోతున్నారు. కానీ చైతూ–శోభిత తల్లిదండ్రులు కాబోతున్నారనే వార్త వాస్తవం కాదన్నది లేటెస్ట్ న్యూస్. ఈ శుభ వార్త మెగా ఫ్యామిలీకి సంబంధించినది అట. రెండేళ్ల కిందట పెళ్లి చేసుకున్న ఈ జంట.. ఇప్పుడు తమ కుటుంబంలోకి కొత్త మెంబర్‌ను ఆహ్వానించడానికి సిద్ధమైందట.లావణ్య ప్రెగ్నెంట్ అనే విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. త్వరలోనే అఫీషియల్ న్యూస్ బయటికి రావచ్చు. 2017లో వచ్చిన ‘మిస్టర్’ చిత్రంలో కలిసి పని చేసిన సమయంలో వరుణ్, లావణ్యల మధ్య స్నేహం మొదలై అది తర్వాత ప్రేమకు దారి తీసింది. ఈ జంట ‘అంతరిక్షం’ చిత్రంలోనూ కలిసి నటించింది. అప్పుడే ప్రేమ బలపడింది. 2023లో ఈ జంట పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలకు దాదాపు దూరమైనట్లే కనిపించింది. ఐతే మూడు నెలల కిందటే ఆమె ప్రధాన పాత్రలో ‘సతీ లీలావతి’ అనే సినిమా మొదలైంది. తమిళంలో ఆమె ‘తనల్’ అనే సినిమాను పూర్తి చేసేసింది. ‘సతీ లీలావతి’ సినిమా చేతిలో ఉండగానే.. లావణ్య ప్రెగ్నెంట్ అనే వార్త బయటికి వచ్చింది.



## అది నాకే దక్కిన అదృష్టం

మెగాస్టార్ చిరంజీవి–, రామ్ చరణ్‌లు కలిసి చేసిన డాన్స్‌కు కొరియోగ్రఫీ అందించడం ఎంత అదృష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ అదృష్టం శేఖర్ మాస్టర్‌కు రెండు సార్లు దక్కడం విశేషం. చిరంజీవి, రామ్ చరణ్ మొదటి సారి మగధీర సినిమాలో పాటలో కనిపించారు. ఆ పాటలో చిరంజీవి ఓల్డ్ వీడియోను గ్రాఫిక్స్‌తో కంపోజ్ చేసి రామ్ చరణ్, చిరంజీవి కలిసి డాన్స్ చేసేలా చూపించారు. ఆ తర్వాత ఆచార్య సినిమాలో చిరంజీవితో పాటు రామ్ చరణ్ కూడా నటించడంతో వీరిద్దరి కాంబోలో పాట ఉంది. మొత్తానికి ఈ రెండు సార్లు వారిద్దరూ కలిసి కాలు కదిపారు. రెండు సార్లు కూడా చిరంజీవి–, రామ్ చరణ్‌లు కలిసి చేసిన పాటలకు కొరియోగ్రఫీని శేఖర్ మాస్టర్ అందించడం విశేషం. తాజాగా ఆ విషయాన్ని గురించి శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ “సాధారణంగా చిరంజీవికి కొరియోగ్రఫీ చేయడం అంటేనే చాలా పెద్ద విషయం. అలాంటిది చిరంజీవి, రామ్ చరణ్ కలిసి చేసిన పాటలకు కొరియోగ్రఫీ అందించే అవకాశం రావడం అనేది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇండస్ట్రీలో ఇప్పటి వరకు ఏ కొరియోగ్రాఫర్‌కి దక్కని అదృష్టం నాకే దక్కింది. ఇద్దరినీ కలిపి డాన్స్ చేయించే అవకాశం నాకు దక్కడం, అదీ రెండు సార్లు నాకే దక్కడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను”అని అన్నారు.

